తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

జనంసాక్షి


www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్

ఆదివారం

06 సెప్టెంబర్ 2026

# ప్రాజెక్టుల భూసేకరణ వేగవంతం చేయాలి

## హెచ్‌డీసీఎల్, ఆర్అండ్‌బీ, ఎంఎంసీ పనులపై కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సమీక్ష



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** హెచ్‌డీసీఎల్, ఆర్అండ్‌బీ, ఎంఎంసీ పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి ప్రాజెక్టుల అమలుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వినయ్ కృష్ణారెడ్డి, ఐఏఎస్ అధికారులను ఆదేశించారు. మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో చీఫ్ సిటీ ప్లానర్ (సీసీపీ), టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి ప్రాజెక్టుల పురోగతి, ప్రస్తుత స్థితిగతులపై ఆయన శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత ప్రాజెక్టులకు అవసరమైన భూముల వివరాలు, భూసేకరణకు సంబంధించిన అంశాలు, సంబంధిత ఆస్తి యజమానులతో జరుగుతున్న చర్చలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. ప్రాజెక్టుల అమలులో భూసేకరణ కీలక అంశమని పేర్కొన్న కమిషనర్, ఆస్తి యజమానులతో సమన్వయం కొనసాగిస్తూ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, అవసరమైన అనుమతులు, ప్రక్రియలను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తూ ప్రాజెక్టులను సకాలంలో అమలు చేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన అంశాలను నిరంతరం సమీక్షిస్తూ, ఎదురయ్యే సమస్యలను సంబంధిత విభాగాలతో సమన్వయం చేసుకుని పరిష్కరించాలని సూచించారు. ప్రాజెక్టుల అమలులో జాప్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా పనిచేయాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ సెల్ టవర్, భవనం సీజ్

## హైకోర్టు ఆదేశాలతో జీహెచ్ఎంసీ చర్యలు



**మల్కాజిగిరి సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** నివాసాల మధ్య నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకోవడంలో స్థానికుల న్యాయపోరాటం ఫలించింది. మల్కాజిగిరి సర్దార్ పటేల్ నగర్ వీధి నం.6లో గత ఐదు నెలల క్రితం ఓ నివాస భవనంపై ఎయిర్‌టెల్ టవర్ నిర్మాణ పనులను కాలనీవాసుల అభ్యంతరాల మధ్య ప్రారంభించారు.దీనిపై స్థానికులు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్‌ను ఆశ్రయించగా, ఆయన సమస్యను ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఎమ్మెల్యే సూచనల మేరకు జగదీష్ గౌడ్ నేతృత్వంలో కాలనీవాసులు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్, స్థానిక పోలీస్ స్టేషన్, విద్యుత్తు శాఖ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. దీంతో పది రోజుల క్రితం విద్యుత్తు అధికారులు టవర్‌కు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. మరోవైపు ఈ అక్రమ నిర్మాణంపై కాలనీవాసులు హైకోర్టును ఆశ్రయించారు. పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం.. అక్రమంగా నిర్మిస్తున్న ఎయిర్‌టెల్ టవర్‌తో పాటు ఆ భవనాన్ని వెంటనే సీజ్ చేయాలని సెప్టెంబరు 2న తుది తీర్పు వెలువరించింది.కోర్టు ఆదేశాల ప్రతిని మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్‌తో కలిసి కాలనీ ప్రతినిధులు శుక్రవారం జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ జాకియ సుల్తానా, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ కు అందజేసి, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన అధికారులు శనివారం మధ్యాహ్నం క్షేత్రస్థాయికి చేరుకుని వివాదాస్పద ఎయిర్‌టెల్ టవర్‌ను, సంబంధిత భవనాన్ని సీజ్ చేశారు. ఐదు నెలలుగా తమకు అండగా నిలిచి న్యాయం జరిగేలా కృషి చేసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్‌లకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఖైరతాబాద్ గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

## ఎమ్మెల్యే దానం దానం



**ఖైరతాబాద్, సెప్టెంబర్ 5, (జనం సాక్షి) :** ఖైరతాబాద్ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఈ నెల 14 నుంచి 25 వరకు అంగరంగ వైభవంగా నిర్వ హించనున్నట్లు ఖైరతాబాద్ ఎమ్మెల్యే, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు దానం నాగేందర్ తెలిపారు. ఉత్సవాలకు దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో భక్తు లు తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన సూచిం చారు.శనివారం మున్సిపల్ వార్డు కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన కోఆర్డినేషన్ సమావేశం లో ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి దానం నాగేం దర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు దేశంలోని అనేక ప్రాంతాల నుంచి భక్తులు ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకునేందుకు వస్తారని పేర్కొన్నారు. గత సంవత్సరాల అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత మెరుగైన ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శనానికి వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా క్యూలైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య, అత్యవసర సేవలను సమర్థవంతంగా అందుబాటులో ఉంచాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్నారులు, దివ్యాంగ భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.వీఐపీలు, వీవీఐపీలు, సామాన్య భక్తులు అందరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని దానం నాగేందర్ తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీసు, జీహెచ్ఎంసీతో పాటు సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయ వంతం చేయాలని ఆయన కోరారు.ఖైరతాబాద్ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో నిర్వహించేందుకు అన్ని విధాలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు పూర్తి చేయాలని ఉత్సవ కమిటీ సభ్యు లు, సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ సభ్యులు బాక్సర్ అశోక్, రాంరెడ్డి, మహేందర్‌బాబు, మహేష్ యాదవ్, రాజ్‌కుమార్,చందు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణం కూలి కూలీ మృతి



**హయత్ నగర్, సెప్టెంబర్ 5 (జనం సాక్షి) :** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లికార్జున నగర్‌లో శనివారం ఇంటి పునరుద్ధరణ పనులు జరుగుతుండగా నిర్మాణంలోని ఓ భాగం అకస్మాత్తుగా కూలి కూలీలపై పడింది. ఈ ఘటనలో కూలీ కేశబోయిన సైదులు (48) తీవ్రంగా గాయపడి ఆసుపత్రికి తరలించే లోపే మృతి చెందాడు. మరో కూలీ ప్రభాత్ గోర్లే (42) గాయపడటంతో శ్రీకర ఆసుపత్రికి తరలించారు. మరో ఇద్దరు కూలీలు లాజర్, రవి సురక్షితంగా బయటపడ్డారు. మృతదేహాన్ని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ మార్చురీకి తరలించారు. ఘటనపై వనస్థలిపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఓ రవిబాబు తెలిపారు.

# ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

- కలెక్టర్ మను చౌదరి
- ధ్రువపత్రాల పరిశీలన త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశం
- అర్హులందరూ ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026లో భాగంగా నోటీసులు అందుకున్న ఓటర్ల నుంచి స్వీకరిస్తున్న ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ మను చౌదరి అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ-2026 కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లాలోని అంతాయిపల్లి, ఉప్పరపల్లి గ్రామాల పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ మను చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ కొనసాగుతున్న హియరింగ్ ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలో మ్యాపింగ్ జరగకుండా ఉన్న ఓటర్లు, ఓటరు కార్డుల్లో వ్యత్యాసాలు (అనామలీస్) ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి వారు సమర్పిస్తున్న ధ్రువపత్రాల పరిశీలనను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్ల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించి, అవసరమైన వివరాలు సమర్పించేలా సహకరించాలని కోరారు. ఎస్ఐఆర్ 2026 ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. కొత్తగా ఓటరుగా నమోదు కావాలనుకునే వారికి ఫారం 6, చిరునామా మార్పు కోసం ఫారం 7, మరణించిన లేదా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు తరలిపోయిన ఓటర్ల వివరాల కోసం ఫారం--8 అందుబాటులో ఉంచి, ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సమర్పించిన ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి, ధృవీకరణ అనంతరం సంబంధిత పత్రాలను వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ వెంకట్ రెడ్డి, ఏఈఆర్ఓ మధుసూదన్ రెడ్డి, బీఎల్‌వోలు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## బంట్వారంలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరిపారు

### విద్యార్థులు బాగా చదువుకొని.. ఉన్నతస్థాయికి ఎదగాలి



**బంట్వారం సెప్టెంబర్ 5 (జనం సాక్షి)**బంట్వారం విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్యూలా సర్వేపల్లి రాధాకృష్ణన్ గురించి  ఆమె ఉపాధ్యాయ దినోత్సవంలో మాట్లాడుతూ గురుబ్రహ్మ పరబ్రహ్మ గురువులను గౌరవించాలి వారు చెప్పే అంశాలని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షించి పరిశోధించి విద్యను అభ్యసిస్తూ ప్రతి ఒక్కరు చదువులో ఎదగాలి ఉన్నత స్థాయి వరకు చేరుకోవాలి ఓ రోల్ మోడల్ గా ఉండాలి అన్నారు. పాఠ్యాంశాల్లో ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయు లను అడిగి, వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఇంటికి వెళ్లాకా ఎప్పటికప్పుడు హోంవర్క్ పూర్తి చేసుకోవాలన్నారు. సెల్ఫో న్లకు ఆమెడ దూరంగా ఉండాలన్నారు. ఉపాధ్యాయులందరినీ సన్మానించడం జరిగింది కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**శామీర్ పేట్, సెప్టెంబర్ 6(జనం సాక్షి )**  శామీర్ పేట్ లో ఉపాద్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శామీర్ పేట్ లో ని ఎస్ ఎమ్ హైస్కూల్ లో సర్వేపల్లి రాధాకృష్ణన్  చిత్ర పటానికి  కాంగ్రెస్ నాయకుడు అఫ్జల్ ఖాన్ పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ మాట్లాడుతు.. సర్వే పల్లి రాధాకృష్ణన్ రెండు పర్యాయాలు ఉప రాష్ట్రపతి గా మరోసారి రాష్ట్ర పతి గా దేశానికి సేవలు చేశారని,ఆయన ఆదర్శాలను పాటించి దేశ పురోభివృద్ధికి పాటు పడాలని పిలుపునిచ్చారు. రాధాకృష్ణన్  జయంతి ని ఉపాద్యాయ దినోత్సవంగా జరుపుకోవడం తో వాడ వాడ లో పండగ వాతావరణం నెల కొంటుందని అఫ్జల్ ఖాన్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్ తో పాటు నాయకులు ఉపాద్యాయులు పి నర్సింహా రెడ్డి, స్కూల్ డైరెక్టర్ బి రాజు గౌడ్, ప్రిన్సిపాల్ దీపిక, వైస్ ప్రిన్సిపాల్ అనిత, ఉపాద్యాయులు మాధవి, సంధ్య, ఆయేషా ,రోజా,గ్రేసీ,శ్రీవాణి,నిఖిత, అశ్విని,నవ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**ముషీరాబాద్, సెప్టెంబర్ 05 (జనం సాక్షి)**చిక్కడపల్లి లోని వెంకటేశ్వర స్వామి ఆలయ సమీపంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వినయ్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని అడిషనల్ డీసీపీ నరసయ్య, బిఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు ఎం. ఎన్ . శ్రీనివాస్ రావు, మాజీ కార్పొరేటర్ ఎల్.వి. శ్రీనివాస్ రెడ్డి, రవిచారి, బిఆర్ఎస్ యువ నాయకుడు ముఠా జయసింహ, యువజన విభాగం నాయకుడు అరవింద్ కుమార్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో బాలు యాదవ్, పార్థసారధి,సత్తన్న నాయుడు, లోకేష్ యాదవ్, దేశం మల్లేష్, కల్వ గోపి తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీకి రాని కేసీఆర్ ప్రజలకు అవసరమా

### రూ.22 కోట్లకు పైగా ప్రజాధనం జీతంగా తీసుకుంటూ బాధ్యతలు విస్మరిస్తున్నారని మధు యాష్కీ గౌడ్ విమర్శ



**హయత్ నగర్, సెప్టెంబర్ 5 (జనం సాక్షి)**ప్రజాధనంతో జీతం తీసుకుంటూ అసెంబ్లీకి హాజరుకాని ప్రతిపక్ష నేత కేసీఆర్ తెలంగాణ ప్రజలకు అవసరమా? అని కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గ ఇన్చార్జి మధు యాష్కీ గౌడ్ ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్ష నేతగా బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితమయ్యారని ఆయన విమర్శించారు. వనస్థలిపురంలో డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో మధు యాష్కీ గౌడ్ మాట్లాడారు.బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజాధనం దుర్వినియోగమైందని ఆరోపించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను గత ప్రభుత్వ పాలనతో ప్రజలు బేరీజు వేసుకోవాలని కోరారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఎల్బీనగర్ కీలక పాత్ర పోషించిందని, ఉద్యమ అమరవీరుడు శ్రీకాంతాచారి త్యాగం ఈ ప్రాంతంతో ముడిపడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఉద్యమకారులైన ప్రొఫెసర్ కోదండరాం, మందకృష్ణ మాదిగ, విమలక్క తదితరులపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేసులు పెట్టి వేధించిందని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం లక్ష ఉద్యోగాల హామీ, ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల భూమి, దళిత ముఖ్యమంత్రి వంటి హామీలను అమలు చేయలేదని మధు యాష్కీ విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంలో జరిగిన అవినీతి, ప్రజాధనం దుర్వినియోగంపై ప్రజలు అన్నీ గమనించారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రూ.37 వేల కోట్లకుపైగా రుణమాఫీ, రైతు భరోసా కింద రూ.33 వేల కోట్లకుపైగా నిధుల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. కవులు, కళాకారులను గుర్తించి ఆర్థిక సహాయం అందించిన ఘనత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మధు యాష్కీ గౌడ్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరికీ భయపడదని, తెలంగాణ ప్రజలకే జవాబుదారీగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌పై విమర్శలు చేసే ముందు బీఆర్ఎస్ నేతలు తమ పదేళ్ల పాలనకు లెక్క చెప్పాలని డిమాండ్ చేశారు.ఎల్బీనగర్ నియోజకవర్గ అభివృద్ధిపై కూడా ఆయన స్పందిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సుమారు రూ.457 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. స్థానిక ఎమ్మెల్యేపై పలు ఆరోపణలు చేసిన ఆయన, గతంలో ఇచ్చిన హామీలు, జీవో 118 అంశంపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ఇందిరాపార్క్ ధర్నాకు తరలిరావాంపు ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు తరలిరావాలని మధు యాష్కీ గౌడ్ పిలుపునిచ్చారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ నుంచి 2 వేల నుంచి 2,500 మంది కార్యకర్తలు పాల్గొనేలా పార్టీ శ్రేణులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.కేసీఆర్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి: చల్లా నరసింహారెడ్డిడీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి మాట్లాడుతూ, సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను నిష్పక్షపాతంగా అమలు చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో పాలన సాగిస్తోందన్నారు. కేసీఆర్ అధికారం కోల్పోయిన అక్కసుతో సీఎం రేవంత్‌రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ హయాంలో రాష్ట్రం భారీగా అప్పుల్లో కూరుకుపోయిందని, యువతకు ఉద్యోగాలు కల్పించకుండా కుటుంబ సభ్యులకు, బంధువులకు పదవులు ఇచ్చారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతగా అసెంబ్లీకి హాజరై ప్రభుత్వానికి సూచనలు చేయాల్సిన కేసీఆర్ సభకు దూరంగా ఉంటున్నారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై చర్చకు రావాలని బీఆర్ఎస్ నేతలకు చల్లా నరసింహారెడ్డి సవాల్ విసిరారు. ప్రతి అర్హుడికి రేషన్ కార్డులు, పేదలకు సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటుతో ప్రభుత్వం ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నేత ముద్దగోని రామ్మోహన్ గౌడ్, యాదగిరిగుట్ట దేవాలయ ట్రస్ట్ బోర్డు సభ్యురాలు ఈశ్వరమ్మ యాదవ్, మాజీ కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్‌రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, సుజాత నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి విజయానికి గురువే పునాది

### ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ మను చౌదరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ప్రతి విజయవంతమైన వ్యక్తి వెనుక గురువు కృషి ఉంటుందని జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భారత మాజీ రాష్ట్రపతి, మహనీయ తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ జయంతిని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ అధికారి వినోద్ కుమార్, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.  విద్యార్థులు ప్రతిరోజూ కనీసం ఐదు నుంచి పది నిమిషాల పాటు దినపత్రికలు చదివేలా ప్రోత్సహించాలని, దీనివల్ల సామాజిక అవగాహన పెరగడంతో పాటు భవిష్యత్ పోటీ పరీక్షలకు ఉపయోగపడుతుందని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు సాంకేతికతను అందిపుచ్చుకుని ఆధునిక బోధనా విధానాలను అవలంబించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించే బాధ్యత ఉపాధ్యాయులదేనని ఆమె అన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్ శాలువాలతో సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల జీతాలు పెంచాలి

### ఏఐటీయూసీ రాష్ట్ర మహా సభ వాల్ పోస్టర్ వ ఆవిష్కరణ



**నిజాంపేట్ సెప్టెంబర్ 5 జనం సాక్షి:**ఏఐటీయూసీ రాష్ట్ర నాలుగవ మహాసభ సంబందించిన వాల్ పోస్టర్లు నిజాంపేట్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు.  అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ 6,7,8 తేదీలో కరీంనగర్ లో ఏఐటీయూసీ నాలుగవ రాష్ట్ర మహా సభ నిరహిస్తున్నాము అని దానికి సంబందించిన వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్బంగా తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ముఖ్యంగ మున్సిపల్ కార్మికుల జీతం 26000/-రూపాయలు చేయాలనీ వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర మహా సభకు కార్మికులు పెద్ద ఎత్తున్న పాల్గొవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ రంగం నిజాంపేట్ సర్కిల్ కార్యదర్శి ఆశి. యాదయ్య, ఏఐటీయూసీ నిజాంపేట్ సర్కిల్ కన్వీనర్ పొన్నకంటి దస్తగిరి, నర్సమ్మ, మల్లమ్మ, సత్తమ్మ,కవిత, మధు, కృష్ణ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారం.. గృహప్రవేశంలో కాంగ్రెస్ నేతలు



**పెద్దేముల్, సెప్టెంబర్ 5(జనంసాక్షి)** తాండూర్ శాసనసభ్యులు బుయ్యాని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం,పెద్దేముల్ మండల కేంద్రం లోని కుమ్మరి లక్ష్మీ యాదయ్య ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిర్మించిన నూతన ఇంటి గృహప్రవేశ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్ల ఎల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు సాయిలు,హాజరై నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు. సొంత ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశం చేసుకోవడం ప్రతి కుటుంబానికి ఎంతో ఆనందకరమైన విషయమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందనితెలిపారు. ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ నాయకులుగా నిరంతరం కృషి చేస్తారని అన్నారు. అనంతరం ఇంటి యజమానులు నాయకులకు శాలువాతో ఘనంగా సన్మానించిచారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. కుమ్మరి బందయ్య, షబ్బీర్, కోళ్ల గోపాల్, డబుల నర్సింలు, కుమ్మరి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# పేదల పళ్లెంలో సన్న బియ్యం.. ప్రజల ముఖాల్లో చిరునవ్వు

### సన్న బియ్యంతో కడుపునిండా తింటున్నాం" లబ్ధిదారులు మధు యాష్కీగౌడ్



**ఎల్బీనగర్, సెప్టెంబర్ 5 (జనం సాక్షి)**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో ప్రజలకు అందుతున్న తీరును ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ ప్రచార కమిటీ కన్వీనర్ మధు యాష్కీగౌడ్ పరిశీలించారు. వనస్థలిపురంలోని రేషన్ షాపులను సందర్శించిన ఆయన లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి సన్న బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ షాపుల్లో బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యంతో ఇబ్బందులు పడేవారమని, ప్రస్తుతం ప్రభుత్వం సన్న బియ్యం అందించడం వల్ల ఎంతో ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. నాణ్యమైన బియ్యం అందుతుండటంతో కుటుంబాలు సంతోషంగా ఉన్నాయని చెప్పారు. గతంలో సన్న బియ్యం కావాలంటే కిలోకు రూ.50--60 చెల్లించి కొనుగోలు చేయాల్సి వచ్చేదని, ఇప్పుడు రేషన్ ద్వారా సన్న బియ్యం అందడం ఉపశమనంగా ఉందన్నారు. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు పిల్లల పేర్లను కార్డుల్లో చేర్చడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మధు యాష్కీగౌడ్ మాట్లాడుతూ సోనియాగాంధీ ఆశీస్సులు, రాహుల్‌గాంధీ అండదండలు, తెలంగాణ ప్రజల దీవెనలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. ధనవంతులు, వ్యాపారులు వినియోగించే నాణ్యమైన బియ్యమే పేదల కుటుంబాలకు కూడా అందించాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. సంక్షేమ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరుతున్నాయా లేదా తెలుసుకునేందుకే రేషన్ షాపులను సందర్శిస్తున్నామని చెప్పారు. పేదల పళ్లెంలో నాణ్యమైన అన్నం, వారి ముఖాల్లో చిరునవ్వే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఉచిత విద్యుత్‌పై బస్తీవాసుల హర్షంఅనంతరం వనస్థలిపురం డివిజన్‌లోని గుంటి జంగయ్యనగర్ కాలనీలో మధు యాష్కీగౌడ్ పర్యటించి ఉచిత విద్యుత్ సరఫరాపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. పలువురు మహిళలు మాట్లాడుతూ గతంలో విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు ఇబ్బందులు పడేవారమని, ప్రస్తుతం ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించడం సంతోషంగా ఉందని తెలిపారు. విద్యుత్ అంతరాయాలు లేకుండా సరఫరా అవుతోందని చెప్పారు. ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలతో సంతోషంగా ఉన్నామని పేర్కొన్నారు. మధు యాష్కీగౌడ్ మాట్లాడుతూ రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమమే ధ్యేయంగా ఇందిరమ్మ రాజ్యాన్ని కొనసాగిస్తోందన్నారు. ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, నగరంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తోందని తెలిపారు. అనంతరం స్థానిక పాఠశాలను సందర్శించిన మధు యాష్కీగౌడ్ విద్యార్థులతో మాట్లాడి మధ్యాహ్న భోజనం నాణ్యత, సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడిని సన్మానించి, విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు కుట్ల నర్సింహా యాదవ్, మకుటం సదాశివుడు, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్‌గౌడ్, సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు కొల్లూరు శ్రీనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి స్వర్ణ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమాన్ని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ విమర్శలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ వెంకట్‌రెడ్డి




**నవాబుపేట్ సెప్టెంబర్ 5 ( జనం సాక్షి):**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, వాటిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వెయ్యి రోజుల పాలనను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు సంక్షేమ కార్యక్రమాలు, మహిళలకు కుట్టుమిషన్ల పంపిణీ వంటి పలు సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీలకు అతీతంగా పథకాలను అందిస్తోందని తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలపై లేనిపోని కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేశారని సామ వెంకట్‌రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం కొంతమంది నాయకులు పగలు బీఆర్ఎస్ కార్యక్రమాల్లో కనిపిస్తూ, రాత్రి సమయంలో ఎమ్మెల్యేతో కలిసి పనిచేస్తున్నారని విమర్శించారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై విమర్శలు చేసే ముందు గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు చేసిన అభివృద్ధిని చెప్పాలని అన్నారు. కుటుంబ పాలనకు ముగింపుమండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కావలి కొండల్ యాదవ్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కుటుంబ పాలన కొనసాగిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు పాలనను చేరువ చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని అన్నారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఏమి చేసిందో ప్రజలు ఇప్పటికే ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు ఆదరిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య, సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు దాన నర్సిములు, స్థానిక సర్పంచ్ నర్సింహారెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ అంతగిరిపల్లి ప్రభాకర్, ముబారక్‌పూర్ సర్పంచ్ జామ జయయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్, ఘనపురం ప్రసాద్, ఉపసర్పంచ్ మల్లేశం, బాల్‌రాజ్, నాయకులు లక్ష్మణ్, దశరథ్, అంజయ్య, ప్రభాకర్, భాగయ్య, సంజీవ్‌రెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గానికి బిఆర్ఎస్ ఆర్ అభినందనలు

### హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్ష



**తాండూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి)**హిందూ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గం ఎన్నికైన సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి నూతన కార్యవర్గ సభ్యులను అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు. హిందూ ధర్మం, సంప్రదాయాలు, సంస్కృతిని పరిరక్షిస్తూ ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో కమిటీ మరింత చురుకుగా పనిచేసి, ప్రజల భాగస్వామ్యంతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.

# ఈ భూమికి హక్కుదారులం మేమే



**షాబాద్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**మండల పరిధిలోని కక్లూరు రెవెన్యూ పరిధిలో 428 సర్వే నంబర్‌లోని 12 ఎకరాల 14 గుంటలు, 429 సర్వే నంబర్‌లోని 2 ఎకరాల 13 గుంటల భూమికి తామే హక్కుదారులమని జంగం శంకరయ్య, వీరయ్య, పొన్నయ్య, సాంబయ్య, చంద్రకళ, సులోచన, మాడపతి సుజాత తెలిపారు. ఈ మేరకు శనివారం షాబాద్ తహసీల్దార్ అన్వర్‌కు వినతిపత్రం అందజేశారు. వంశపారంపర్యంగా తమకు లభించిన భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. 1970 దశకంలో తమ తాతలు ఈ భూమిపై హక్కుల కోసం దరఖాస్తు చేసుకోగా, చేవెళ్ల ఆర్డీఓ విచారణ జరిపి ఓఆర్సీ సర్టిఫికెట్ అందజేసి పట్టాదారు హక్కులు కల్పించారని పేర్కొన్నారు. అప్పటి నుంచి తమ తండ్రులు, ప్రస్తుతం తాము భూమిని సాగు చేసుకుంటున్నామని తెలిపారు. అయితే కొందరు వ్యక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తూ తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి తమ భూమికి న్యాయం చేసి, ఇబ్బందులకు గురిచేస్తున్న వారి నుంచి రక్షణ కల్పించాలని తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో జంగం వీరయ్య, శంకరయ్య, సులోచన, చంద్రకళ, మాడపతి సుజాత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్‌కు సాత్విక్ ఎంపిక

### క్రీడాకారుడిని సన్మానించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)** చత్తీస్‌గఢ్‌లో నిర్వహించనున్న 45వ సబ్-జూనియర్ నేషనల్ లెవెల్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించేందుకు ఎంపికైన చేవెళ్ల పట్టణానికి చెందిన ఎం. సాత్విక్‌ను ఎమ్మెల్యే కాలే యాదయ్య ఘనంగా సన్మానించారు. శనివారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న సాత్విక్‌ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి తెలంగాణ రాష్ట్రంతో పాటు చేవెళ్ల నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని సాత్విక్‌ను ఆకాంక్షించారు. క్రీడల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించేందుకు తనవంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. సాత్విక్ జాతీయ స్థాయిలో రాణించి విజయం సాధించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## యువత క్రీడల్లో రాణించి ఉన్నతంగా ఎదగాలి

### : ఎమ్మెల్యే మల్లారెడ్డి




**శామీర్ పేట్, సెప్టెంబర్ 6(జనం సాక్షి )**క్రీడల వల్ల యువతలో స్నేహాభావం పెరుగుతుందని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. అలియాబాద్ మాజీ సర్పంచ్ బండి రాఘవ రెడ్డి 15 వ వర్ధంతి సందర్బంగా బిఆర్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫౌండర్ బండి రామ్ రెడ్డి, శేఖర్ రెడ్డి ల ఆధ్వర్యంలో అలియా బాద్ మున్సిపల్ కేంద్రంలోని సిర్వి గ్రౌండ్ లో మున్సిపల్ లోని యువతకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మొత్తం మున్సిపల్ నుండి 18 టీమ్ లు పాల్గొన్నాయని, విన్నర్ గా అలియాబాద్ జై హనుమాన్ గుడ్ వీల్ టీమ్, రన్నర్ గా తుర్క పల్లి బుల్స్ టీమ్ నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ఫౌండర్ బండి రామ్ రెడ్డి, శ్రీకర్ రెడ్డి,కౌన్సిలర్లు గుర్కా కుమార్,యూసుఫ్ బాబా, సాయి బాబా, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్యాం, మధుసూదన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గుదే ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉడుమేశ్వరం గ్రామంలో అంగరంగ వైభవంగా దేవతల ఊరేగింపు

### మూడు రోజుల పూజా కార్యక్రమాలకు ఘనంగా శ్రీకారం



**కొడంగల్, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):**కొడంగల్ మండలం ఉడుమేశ్వరం గ్రామంలో నిర్వహిస్తున్న మూడు రోజుల పూజా కార్యక్రమాల్లో భాగంగా మొదటి రోజు దేవతల ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. గణపతి, మైసమ్మ, పోచమ్మ, నాగులు, ఎల్లమ్మ, బొడ్రాయి దేవతల ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో ఊరేగింపు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. భక్తులు భక్తిశ్రద్ధలతో దేవతలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, ఉప సర్పంచ్ నరేందర్, మాజీ సర్పంచ్ హనుమ రెడ్డి, మొగులయ్య, శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, టీచర్, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్, వార్డు మెంబర్ మోహన్ రెడ్డి, వెంకట్ రెడ్డి, సాయిలు, లక్ష్మణ్, వెంకటయ్య, మధు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధ్యాయులు దినోత్సవం వేడుకలు



**కొడంగల్ ,సెప్టెంబర్ 05 (జనం సాక్షి):**జాతీయ ఉపాధ్యాయులు దినోత్సవం ఘనంగా నిర్వహించిన నవీన ఆదర్శ హై స్కూల్ విద్యార్థులు ఉపాధ్యాయ బృందం.. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ భారత మాజీ రెండో రాష్ట్రపతి గారి జయంతి పురస్కరించుకొని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తారని తెలియజేశారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటాని పూలమాల వేసి నివాళి అర్పించారు. అలాగే విద్యార్థులు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ఫౌండర్ డి.లక్ష్మి వెంకటయ్య, రిటైర్డ్ హెడ్మాస్టర్ రాములు, ప్రిన్సిపాల్ డి.వి.నరేష్ రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే పాఠశాల యాజమాన్యం విద్యార్థులు కలిసి ఉపాధ్యాయులకు ఘనంగా శాలువ,మెమొంటో తో సన్మానించారు.

# ఉపాధ్యాయులకు సన్మానించిన గ్రామ ప్రముఖులు

### సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను స్మరించుకున్న పుర ప్రముఖులు.

**శామీర్ పేట్, సెప్టెంబర్ 6(జనం సాక్షి )**మాజీ రాష్ట్రపతి, మహోన్నత తత్వవేత్త, విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి, ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరయాంజాల్‌లో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.శామీర్‌పేట్ డివిజన్ దేవర యాంజాల్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బాలేశ్, కళ్యాణి ఆధ్వర్యంలో పలువురు పుర ప్రముఖులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను రిటైర్డ్ ఉపాధ్యాయులు బేజగం ఆనంద్‌రావు, సింగం రామారావు, సముద్రాల లక్ష్మయ్య, పుర ప్రముఖులు ప్రహ్లాద్, చింతల శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్‌రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం ఉపాధ్యాయులకు డైరీ, పెన్, స్వీట్ బాక్స్‌లను అందజేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా మాజీ ఉప సర్పంచ్ నాలిక లక్ష్మీనారాయణ ప్రతి సంవత్సరం దేవరయాంజాల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా ఈ సంవత్సరం కూడా ఉపాధ్యాయు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు.విద్యార్థులకు నగదు ప్రతిభా పురస్కారాలుదేవరయాంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రతి సంవత్సరం పదో తరగతిలో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్స హించేందుకు పుర ప్రముఖులు బేజగం ఆనంద్‌రావు, చింతల శ్రీనివాస్‌రెడ్డి, బర్రెంకబావి రవీందర్‌రెడ్డి లు వాళ్ల తల్లిదండ్రుల జ్ఞాపకార్థం నగదు ప్రతిభా పురస్కారాలను అందజేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు



నగదు ప్రతిభా పురస్కారాలను అందజేసి అభినందించారు.అలాగే 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ప్రతి తరగతిలో మొదటి, ద్వితీయ స్థానాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు సింగం డాక్టర్ రామారావు, సముద్రాల లక్ష్మయ్య ప్రతి సంవత్సరం నగదు ప్రోత్సాహకాలను అందజేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులు చదువులో రాణిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని, వారికి మార్గనిర్దేశం చేస్తున్న ఉపాధ్యాయుల సేవలను ఎప్పటికీ మరువ కూడదని పుర ప్రముఖులు సూచించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కట్ట మీనా కుమారి, శ్రీ సీతారామ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ పేండం లక్ష్మీనారాయణ, మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి, స్థానికులు మిర్యాలకర్ సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో బీఆర్ఎస్ భారీ బైక్ ర్యాలీ

### ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు తక్షణమే విడుదల చేయాలి - మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



**బోడుప్పల్-జనంసాక్షిసెప్టెంబర్ 6**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగ సమస్యలను గాలికొదిలేసిందని ఆరోపిస్తూ మేడ్చల్ నియోజకవర్గం మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ పీర్జాడిగూడల్, మేడిపల్లి డివిజన్లలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి నాయకత్వంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం, పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదల, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ఈ ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో విద్యారంగం పూర్తిగా కుదేలైందని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే విద్యా సమస్యలను పరిష్కరిస్తామని, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని హామీలిచ్చిన కాంగ్రెస్, పాలన మొదలై ఇన్ని రోజులవుతున్నా అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు కాలేజీల్లో సర్టిఫికెట్లు అందక, తల్లిదండ్రులు ఆర్థిక భారంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడటం తగదని హెచ్చరించారు. తక్షణమే పెండింగ్ బకాయిలను విడుదల చేసి జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోతే, రాబోయే రోజుల్లో విద్యార్థి లోకంతో కలిసి ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, లేతాకుల మాధవి రఘుపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్ అధ్యక్షుడు ప్రభు, సీనియర్ నాయకులు జావీద్ ఖాన్, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, యూబీఏ అధ్యక్షుడు ఆకుల సత్యనారాయణ, ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, యాసారం శ్రీనివాస్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, జగన్ రెడ్డి, వీరమళ్ళ జగన్నాథం, శశిధర్ రెడ్డి, అశోక్, సతీష్, కిరణ్ నాయక్, పాశం నరేందర్ రెడ్డి, సోమేశ్, అక్షిత్, వెంకట్, నారాయణ రెడ్డి, అమర్ పటేల్, తిరుమలేష్, మధు,జమీర్, కిరణ్ గౌడ్, వారికల శ్రీనివాస్, చిరంజీవి, రమేష్, కైసర్, అనిల్, శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేవెళ్ల అభివృద్ధిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేక చర్చ

### ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి అభివృద్ధి పనులపై సమీక్ష



**చేవెళ్ల, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)** చేవెళ్ల మున్సిపల్ చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి నివాసానికి తెలంగాణ రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి నియోజకవర్గం, మున్సిపల్ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, రహదారుల అభివృద్ధి, ట్రాఫిక్ సమస్యల పరిష్కారం తదితర అంశాలపై చర్చించారు. చేవెళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన కంప్యూటర్లు, ఫర్నిచర్‌ను కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ద్వారా అందించాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చైర్‌పర్సన్ దేవర సమతావెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్, ప్రస్తుత కౌన్సిలర్ బండారి శైలజాఆగి రెడ్డి, మున్సిపల్ కమిషనర్‌తో మంత్రి చర్చించారు. చేవెళ్ల నుంచి మన్నెగూడ వరకు కొనసాగుతున్న రహదారి పనుల పురోగతి, పనుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రహదారి అభివృద్ధి అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంగలి బాలరాజ్, వైస్ చైర్మన్ రాము గౌడ్, కౌన్సిలర్లు కల్యాణి యాదగిరి, దావల్గారి గోపాల్ రెడ్డి, పైండ్ల మధుసూధన్ రెడ్డి, మద్దెల శ్రీనివాస్, టేకులపల్లి శ్రీనివాస్, కో-ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ జోలికొస్తే పుట్టగతులుండవు

## : రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ ముజీబ్



**శామీర్ పేట్, సెప్టెంబర్ 6(జనం సాక్షి )**ఇటీవల శామీర్ పేట్ మండలానికి చెందిన ఓ బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జహంగీర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఉమ్మడి శామీర్ పేట్ ప్రెస్ క్లబ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. శామీర్ పేట్ మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జహంగీర్ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన వారు అభివృద్ధి కార్యక్రమాల్లో నిర్వహించే సభలలో కూర్చుంటున్నారని హేళన చెయ్యడం సిగ్గు చేటని రాష్ట్ర హాజ్ కమిటీ మెంబర్ మహమ్మద్ ముజిబుద్దిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే లుగా పోటీ చేసిన వారిని అధికారికంగా ఇంచార్జీలుగా నియమించిందని ఆయన గుర్తు చేశారు. అదికూడా తెలుసుకోలేని నాయకులు కాంగ్రెస్ నాయకులపై మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఏ పార్టీలో ఉంటాడో తెలువని మల్లారెడ్డి కోసం బిఆర్ఎస్ పార్టీ నాయకులకు అంత తాపత్రయం ఎందుకని హేళన చేశారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనకుండా మొహం చాటేసే మల్లారెడ్డి వల్ల నియోజకవర్గంలో సమస్యలు పేరుకుపోయాయన్నారు.మైనార్టీ కోసం కాంగ్రెస్ అనేక పథకాలు తీసుకొచ్చిందని గుర్తు చేశారు.అనంతరం ఆర్ టి ఏ మెంబర్ జైపాల్ రెడ్డి, ఏ ఎం సి చైర్మన్ నర్సింలు యాదవ్ లు మాట్లాడుతూ..సమస్యలు ఉన్న నియోజకవర్గంలో ఇంచార్జీ గా ఉన్న వజ్రేష్ యాదవ్ సీఎం రేవంత్ రెడ్డితో ఉన్న చనువువల్ల భారీగా నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నారన్నారు. నియోజకవర్గ సమస్యలపై ఏనాడు అసెంబ్లీలో చర్చించని మల్లారెడ్డి డ్యాన్సులు చేసుకుంటూ పబ్బం గడుపుతున్నారన్నారు. ఆయన కాలేజీల అభివృద్ధి కోసమే రాజకీయంలోకి వచ్చారన్నారు. మంత్రిగా ఉండి నియోజకవర్గంలో కబ్జాలకు పాల్పడిన మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులపై బురదజల్లడం ఏంటన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులే అభివృద్ధి చెందారని, రాష్ట్ర అభివృద్ధిని మరిచారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్, జిల్లా ఆర్టీఏ మెంబర్ బీమిడి జైపాల్ రెడ్డి, శామీర్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ బత్తుల కిషోర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ డప్పు సాయి బాబా, శామీర్ పేట్ డివిజన్ మైనార్టీ ప్రెసిడెంట్ హజీమ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అశోక్, మహేందర్ యాదవ్, నరసింహారెడ్డి, ఆంజనేయులు, సొగడి రాజు, కత్తి వెంకటేష్, మనోహర్ యాదవ్, వెంకటేష్ గౌడ్, బుర్కా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు చేయాలి

## నల్లచెరువు నిమజ్జన కొలను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** గణేష్ ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు అధికారులు ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్‌రెడ్డి కోరారు. నిమజ్జన సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆమె అధికారులను కోరారు.ఉప్పల్‌లోని నల్లచెరువు సమీపంలో ఏర్పాటు చేసిన గణేష్ నిమజ్జన కొలనును శనివారం ఆమె మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జన కొలను వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఉప్పల్‌తో పాటు బోడుప్పల్, మేడిపల్లి, పీర్జాదిగూడ, కాంచన్‌సింగారం, ప్రతాప్‌సింగారం తదితర ప్రాంతాల నుంచి గణేష్ విగ్రహాలు నల్లచెరువు నిమజ్జన కొలనుకు తరలివచ్చే అవకాశం ఉన్నందున, ఆయా ప్రాంతాల నుంచి వచ్చే విగ్రహాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు.భారీగా విగ్రహాల రాక.. పకడ్బందీ ఏర్పాట్లు,పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో గణేష్ విగ్రహాలు నిమజ్జనం కోసం తరలివచ్చే నేపథ్యంలో నిమజ్జన కొలను పరిసరాల్లో రద్దీ పెరిగే అవకాశం ఉందని రజిత పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. విగ్రహాలను తరలించే వాహనాలకు, భక్తులకు ఇబ్బందులు కలగకుండా రహదారులను ముందుగానే పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేపట్టాలని కోరారు.నిమజ్జనానికి వచ్చే వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు రద్దీ నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన కొలను వద్ద భక్తులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్‌పై దృష్టినిమజ్జన కొలను పరిసరాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని రజిత పరమేశ్వర్‌రెడ్డి సూచించారు. భక్తులు, గణేష్ మండపాల నిర్వాహకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున చెత్తాచెదారం పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని కోరారు.భక్తుల కోసం తాగునీటి సదుపాయం, విద్యుత్ దీపాలు, రాత్రివేళల్లో తగినంత వెలుతురు, అవసరమైన చోట్ల సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మహిళలు, వృద్ధులు, చిన్నారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.రద్దీ నియంత్రణకు ముందస్తు ప్రణాళికనిమజ్జన రోజున ఉప్పల్ పరిసర ప్రాంతాలతో పాటు బోడుప్పల్, మేడిపల్లి, పీర్జాదిగూడ, కాంచన్‌సింగారం, ప్రతాప్‌సింగారం వైపు నుంచి కూడా విగ్రహాలు తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీ నియంత్రణపై అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, డీఈ వెన్నెల గౌడ్, సల్లా ప్రభాకర్‌రెడ్డి, బర్ల కృష్ణ, పీరంబి, పేరమ్మ, టునా మహారాణ, గార్లపల్లి శివప్రసాద్, సింగారం గురుమూర్తి, పెంచలమ్మ, చిన్న ఎర్రమ, భవాని, కాశీం, చెరుకు శ్రవణ్‌గౌడ్, కరుణాకర్ గుప్త, భీమేష్, తెలకల రాజురెడ్డి, రామ్‌రెడ్డి, సతీష్, ఐలయ్య, రాము, కార్తీక్, రవి, దుర్గారెడ్డి, నరేష్ యాదవ్, రాము యాదవ్, ఉపేందర్ యాదవ్, నంగి శ్రీనివాస్, విజేందర్‌రాజు, విజయ్‌కుమార్, సతీష్, నాయబ్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# రోహిత్ రెడ్డి సస్పెన్షన్‌పై స్పష్టత ఏది

## బుయ్యని సోదరుల సేవపై విమర్శలు ఎందుకు

## తాండూర్ నియోజకవర్గ యువ నేత వికాస్ జోషి

**తాండూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి)**బుయ్యని బ్రదర్స్‌పై నిరాధార విమర్శలు చేయడం మానుకోవాలని తాండూర్ నియోజకవర్గ యువ నేత వికాస్ జోషి అన్నారు. గుడులు, బడులు అభివృద్ధి చెందడం చూసి ఓర్వలేకే కొందరు విమర్శలు చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూముల కబ్జాపై ఆరోపణలు చేస్తున్న వారు ఆధారాలతో నిరూపించాలని కోరారు.రోహిత్ రెడ్డి విషయంలో పార్టీ పరంగా తీసుకున్న సస్పెన్షన్ నిర్ణయంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని వికాస్ జోషి అన్నారు. ఇతరులపై విమర్శలు చేసే ముందు తమ రాజకీయ వ్యవహారాలపై స్పష్టత ఇవ్వడం మంచిదని సూచించారు. బిఎస్ఆర్ షాడో ఎమ్మెల్యే కాదు.. ప్రజల మధ్య ఉండే ప్రజా సేవకులు అని స్పష్టం చేశారు. 2020లో కరోనా కష్టకాలంలో మీ ప్రభుత్వమే అధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఉచితంగా శానిటైజర్లు పంపించి ప్రజలకు అండగా నిలిచారని గుర్తు చేశారు.కుల, మత, వర్గ, వయోభేదాలకు అతీతంగా కష్టాల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆపన్నహస్తంతో ఆదుకోవడం శ్రీనివాస్ రెడ్డి సేవా స్వభావమని అన్నారు.ప్రజల కోసం నిరంతరం సేవ చేస్తున్న బుయ్యని సోదరుల సేవలను విమర్శలతో తగ్గించలేరని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని వికాస్ జోషి స్పష్టం చేశారు.



# కాటేదాన్ డివిజన్‌లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్5(జనంసాక్షి)**రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్. వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉట్టి కొట్టడం, కోలాటాలు, శక్తి వేషాలు, విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, శ్రీకృష్ణ తులాభారం తదితర సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ శ్రీకృష్ణుడి బోధనలు, భగవద్గీత సందేశాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని అన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించిన భక్తులు, సంఘాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జంపుల బాగుందా, లక్ష్మణ్ నాయక్, వెంకటన్న గుప్తా, అశోక్ కుమార్, సెంట్రింగ్ శంకర్, నరసింహ, కింగిరి శేఖర్, ప్రవీణ్, సన్నీ, రామకృష్ణ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తాండూరు ముద్దుబిడ్డ, మాజీ మంత్రి స్వర్గీయ ఎం. మాణిక్ రావు జయంతి వేడుకలు



**తాండూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి)**విద్యా వికాస్ సమితి ట్రస్టు ఆధ్వర్యంలో తెలంగాణ షేర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, తాండూర్ ముద్దుబిడ్డ స్వర్గీయ ఎం. మాణిక్ రావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యా వికాస్ సమితి ట్రస్ట్ సభ్యులు రఘు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాణిక్ రావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ స్వర్గీయ మాణిక్ రావు స్వాతంత్ర్య పోరాటంలో మరియు తొలిదశ తెలంగాణ పోరాటంలో పాల్గొని జైలు జీవితం అనుభవించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంత్రిగా పని చేసి ఢిల్లీ వరకు తాండూర్ పేరును మారుమ్రోగించిన వ్యక్తి మాణిక్ రావు అన్నారు.తాండూర్ ప్రజలకు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఆయన విద్యా వికాస్ సమితి ట్రస్టును స్థాపించి, ట్రస్టు ద్వారా ఎన్నో సేవలు అందించారని, తాండూర్ అభివృద్ధి కోసం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేసిన దార్శనికుడు మాణిక్ రావు అని వెల్లడించారు.మున్ముందు కూడా ట్రస్టు ఆధ్వర్యంలో ఆయన ఆశయాలను కొనసాగిస్తూ, రానున్న రోజుల్లో విద్యా సంస్థలను మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటామని పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో కుస్నూర్ చంద్రకాంత్, ముస్తఫా పటేల్, కచ్చి సయ్యద్, అరుణ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** ఎన్‌జీఆర్ఐ వద్ద దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ఉప్పల్ నియోజకవర్గంలో శాంతి, సౌభాగ్యం, అభివృద్ధి మరింతగా విస్తరించాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.బ్రహ్మోత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆలయ నిర్వాహకులను ఎమ్మెల్యే అభినందించారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, దర్శనం తదితర మౌలిక సదుపాయాల విషయంలో తగిన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు సూచించారు. ఆలయంలో భక్తుల కోసం చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వెంకన్న, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ప్రవీణ్ ముదిరాజ్‌తో పాటు ఆలయ నిర్వాహకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సేవలు మరువలేము

## మణికొండ డివిజన్ అధ్యక్షుడు బుద్దోలు శ్రీరాములు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్5 (జనంసాక్షి)**విద్యార్థుల భవిష్యత్తులో ఉపాధ్యా యులదే కీలక పాత్ర అని, ఉపాధ్యాయుల సేవలు మరువలేమని మణికొండ కాంగ్రెస్ పార్టీ డివిజన్ బుద్దోలు శ్రీరాములు పేర్కొన్నారు. శనివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని మణికొండ ఎంపీపీఎస్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మణికొండ కాంగ్రెస్ పార్టీ డివిజన్ బుద్దోలు శ్రీరాములు పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్పుల కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, సంతోష్, సురేష్ గౌడ్, శివగంగ లు పాల్గొని ఉపాధ్యాయులను సన్మానించారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## వాసవ్య గ్రామీణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ప్రసాద్ గోలనపల్లి



**మొయినాబాద్, సెప్టెంబర్ 05, జనంసాక్షి:**మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని వాసవ్య గ్రామీణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ప్రసాద్ గోలనవల్లి, కనకమామిడి సర్పంచ్ శ్రీదివ్యమురళీధర్ రెడ్డి లు అన్నారు. శనివారం మండల పరిధిలోని కనకమామిడిలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీదివ్య మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ గోలనవల్లి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్ష బాధ్యతలు తీసుకోవాలన్నారు. రేవటి బావితరాలకు నాడు నాటుతున్న మొక్కలు చెట్లుగా ఎదిగి పర్యావరణాన్ని ఇస్తాయని సూచించారు. మొక్కలు నాటడం చెట్లను పెంచడం బాధ్యత తీసుకున్నప్పుడే పరిరక్షణకు పర్యావరణ ఎంతో మేలు ఉంటుందన్నారు. మొక్కలతోనే చెట్లుగా ఎదిగి కాలుష్య నిర్మూళించవచ్చునని తెలిపారు. ప్రభుత్వాలు వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు. కేవలం ప్రభుత్వాలు చేస్తున వనులకు మనందరం సహకారం కృషి చేసి ప్రజలందరూ ఇళ్ల ముందు, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ క్రాంతి, లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ కరుణ, హేమలత, శోభ, వార్డు సభ్యులు, పాఠశాల ఉపాధాయ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బంట్వారం విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నతస్థాయికి ఎదగాలి




**బంట్వారం సెప్టెంబర్ 5 (జనం సాక్షి)**విద్యార్థులకు దుస్తులు అందజేస్తున్న ప్రిన్సిపాల్,.బంట్వారం బాగా చదువుకుని ఉన్నత స్థాయికిఎదగాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బ్యూలా ఆకాక్షించారు. ఆమె విద్యార్థులకు డ్రెస్సులు అందజేసి మాట్లాడారు. పాఠ్యాంశాల్లో ఏమైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయు లను అడిగి, వెంటనే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఇంటికి వెళ్లాకా ఎప్పటికప్పుడు హోంవర్క్ పూర్తి చేసుకోవాలన్నారు. సెల్ఫో న్లకు ఆ మెడ దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్పర్సన్ భ్రమరాంబ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు బకాయిలతో విద్యార్థుల భవిష్యత్తుకు తాళం

## బిఆర్ఎస్ పార్టీమండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్




**నవాబుపేట్ సెప్టెంబర్ 5 ( జనం సాక్షి):**రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ వెయ్యి రోజుల పాలనలో అత్యంత మోసపోయిందివిద్యార్థులు, నిరుద్యోగ యువతేనని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి నేడు రాష్ట్రవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చింది. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలు కోసం నవపేట్ మండలం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది గత రెండేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడంతో ప్రైవేట్ కాలేజీలు విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లు నిలిపివేశాయిఫలితంగా వేలాది మంది విద్యార్థులు ఉన్నత చదువులు, ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అటు నిరుద్యోగ యువత పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఇచ్చిన హామీ నేటికీ కాగితాలకే పరిమితమైందని యువత ఆవేదన వ్యక్తం చేస్తోంది. యూత్ డిక్లరేషన్‌లో ప్రకటించిన స్కూటీలు, స్కిల్ సెంటర్లు, నిరుద్యోగ భృతి అమలుకు నోచుకోలేదని విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి. ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం శాంతి కుమార్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కావాలి రాజు,సోషల్ మీడియా అధ్యక్షులు తలారి శేఖర్, ఉప సర్పంచ్ సంఘ అధ్యక్షులు గొల్ల అంజయ్య, ముకుంద రెడ్డి,గోవర్ధన్ మాణిక్యరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాల సాధనతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు




**మొయినాబాద్, సెప్టెంబర్ 05, జనంసాక్షి:**నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కెరీర్‌లో రాణించాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్, నిరంతర సాధన, క్రమశిక్షణతో పాటు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జేఎన్‌టీయూ మాజీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. నరసింహారెడ్డి అన్నారు. మొయినాబాద్ మండలం చిల్కూరులోని అరిస్టాటిల్ పీజీ కళాశాలలో నూతన ఎంబీఏ విద్యార్థుల కోసం నిర్వహించిన ఓరియంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేశాభివృద్ధిలో సమర్థులైన నిర్వాహకుల పాత్ర కీలకమని, విద్యార్థులు అధ్యాపకులతో చర్చల్లో చురుకుగా పాల్గొని అభ్యసన సామర్థ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ లయన్ ఎం. నాగరాజు మాట్లాడుతూ కార్పొరేట్ రంగంలో రాణించేందుకు భావ వ్యక్తీకరణలో స్పష్టత, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహ అవసరమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎల్. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కళాశాల విద్యా విజయాలు, వసతులను వివరించి, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని నైపుణ్యం కలిగిన మేనేజర్లుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. పూర్వ విద్యార్థులు శ్రవంతి, వివేక్, అర్చన తమ కెరీర్ అనుభవాలను పంచుకుని, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు వ్యక్తిగత క్రమశిక్షణ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్‌బీనగర్ సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనలోని వైఫల్యాలు, యువతకు ఇచ్చిన హామీల అమలులో జరిగిన జాప్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థి, యువ పోరుబాట" కార్యక్రమం నిర్వహించారు.గడ్డి అన్నారం డివిజన్‌లోని వీవీ నగర్ బస్‌స్టాప్ నుంచి దిల్‌సుఖ్‌నగర్ ప్రధాన రహదారి వరకు నిరుద్యోగ యువకులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు, కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని, యూత్ డిక్లరేషన్ హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు భవాని ప్రవీణ్ కుమార్, సాగర్ రెడ్డి, జిట్టా రాజశేఖర్ రెడ్డి, రమేష్ ముదిరాజ్, సీనియర్ నాయకులు బిచ్చేనేపల్లి వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి, శైలజ, విజయ, గండిసన్ని యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆరోగ్య భారతి ఆత్మీయ సమ్మేళనం

## .విరుద్ధాహారాన్ని వదిలేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



**నిజాంపేట్ సెప్టెంబర్ 5 జనం సాక్షి:** నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ లో తెలంగాణ ఆరోగ్య భారతి కూకట్ పల్లి భాగ్ ఆత్మీయ సమ్మేళనం శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు విరుద్ధాహారాన్ని వదిలేసి ప్రకృతిలో లభించే ఆహారాన్ని సేవిస్తూ వ్యాధి నిరోధక శక్తిని పెంచుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అఖిల భారత ఆరోగ్య భారతి సంఘటనా కార్యదర్శి డాక్టర్ అశోక్ కుమార్ వార్ష్ణే పిలుపునిచ్చారు.ముఖ్యఅతిథి, గైనకాలజిస్ట్ డా॥ శారద చిత్తజల్లు మాట్లాడుతూ మానసిక ఒత్తిడి శారీరక వ్యాధులకు దారి తీస్తుందని, మానసిక ప్రశాంతతతో జీవిస్తూ ఒత్తిడికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రగతి నగర్ పట్టాభి రామాలయ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజలు, స్వయంసేవకులు, వివిధ సంస్థలకు చెందిన మోక్షశ్రీ, సుబ్బిరెడ్డి, రమేశ గౌడ్, సుధాకర్, ఆంజనేయులు, లక్ష్మీ రామారావు, దొడ్డ పవన్, రామకిశోర్, నరసింహ రాజు, గాజుల సుజాత, రూపాలి, సుబ్బరాయుడు, చంద్రశేఖర్, శిల్ప లత, రాహుల్, యశశ్చంద్రిక, బాలచెన్నా రెడ్డి, లలిత, రాజు శర్మ, డి కె సిన్హా, మంజుల, సుందర రావు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్‌ను గద్దె దించే వరకు విశ్రమించం

- పేదల ఇళ్లు, భూములను 22-ఏలో పెట్టే అధికారం ఎవరిచ్చారు?
- సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటికి ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్న
- 22-ఏ నిషేధిత జాబితాను తక్షణమే సమీక్షించాలి : కిషన్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి : రఘునందన్ రావు

**ముషీరాబాద్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):** పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల భూములను సెక్షన్ 22-ఏ నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీజేపీ నేతలు తీవ్రస్థాయిలో మండి పడ్డారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం.. వారి ఇళ్లు, భూములను నిషేధిత జాబితాలో చేర్చడం ఏమిటని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం కొనసాగిస్తామని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. భూభారతి పేరుతో పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, రైతుల భూములను సెక్షన్ 22-ఏలో చేర్చడాన్ని నిరసిస్తూ తెలంగాణ బీజేపీ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహా దీక్ష నిర్వహించారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.



రామచంద్రరావు, శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. "22-ఏలో పేదల ఇళ్లు, భూములను నిషేధిత జాబితాలో పెట్టే అధికారం మీకు ఎవరిచ్చారు?" అంటూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని ప్రశ్నించారు. దశాబ్దాల క్రితం పేదలు నిర్మించుకున్న ఇళ్లను సైతం కూల్చివేస్తున్నారని ఆరోపించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జి.నగర్‌లో 40--50 ఏళ్ల క్రితం నిర్మించుకున్న పేదల ఇళ్లను సైబరాబాద్ కమిషనర్ ఆదేశాలతో కూల్చివేస్తున్నారని మండిపడ్డారు. పేదల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం బీజేపీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.

**22-ఏతో లక్షలాది మంది ఇబ్బందులు: కిషన్ రెడ్డి**

కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. 22-ఏ నిషేధిత భూముల జాబితాలో రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజల భూములను చేర్చడం వల్ల లక్షలాది మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో 22-ఏ కింద నిషేధిత జాబితాను ప్రకటించడంతో పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ధరణి పోర్టల్‌లో లోపాలు ఉన్నాయని, వాటిని సరిచేసేందుకే భూభారతి చట్టాన్ని తీసుకొస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో చెప్పిందని గుర్తుచేశారు.




## 200 వారాలుగా నిర్విఘ్నంగా అన్నదానం

### శేరిలింగంపల్లి లింగాయత్ సమాజం ప్రశంసలు

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** నిరుపేదల ఆకలి తీర్చడమే పరమావధిగా భావించి, నిరంతరాయంగా 200 వారాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న హోప్ ఫౌండేషన్ ఛైర్మన్ కొండా విజయ్ కుమార్‌ను శేరిలింగంపల్లి వీరశైవ లింగాయత్ సమాజం ఘనంగా సన్మానించింది. సమాజం ప్రెసిడెంట్ ఎం. మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్‌ను శాలువాతో సత్కరించి, ఆయన చేస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడారు. వరుసగా 200 వారాల పాటు ఒక్క వారం కూడా విరామం లేకుండా అన్నదానం నిర్వహించడం ఎంతో స్ఫూర్తిదాయకమని, సమాజానికి ఆయన అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రతినిధులు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ఫౌండేషన్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి వీరశైవ లింగాయత్ సమాజం సెక్రటరీ చండీశ్వర్, ట్రెజరర్ నాగన్న పాటిల్, సభ్యులు అనిల్, సంగమేశ్వర్, శివకుమార్, ఉమేష్, సంతోష్, వీరన్న, శివ, నరేందర్ పాల్గొన్నారు.

## కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి

**తాండూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి) :** కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్‌లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రశాంత్ మాట్లాడుతూ. పిల్లలలో భక్తి భావంతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడమే ఈ వేడుకల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కృష్ణ పూజ, గోమాత పూజ, ఉట్టి






పూజ నిర్వహించారు. 9వ తరగతి విద్యార్థులచే హనుమాన్ చాలీసా పారాయణం ఆకట్టుకుంది. అనంతరం నర్సరీ నుండి 9వ తరగతి వరకు విద్యార్థులు దశావతారం, రాధాకృష్ణ నృత్యాలు, కృష్ణ లీలలు, గోవర్ధనగిరులు కోలాటం, భక్త ప్రహ్లాద నాటిక వంటి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. చివరిగా 6 నుండి 10వ తరగతి బాలురు ఉట్టి కొట్టే వేడుకతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది. ఈ వేడుకల్లో డైరెక్టర్లు వెంకటేశం సర్, మల్లేశం సర్, సతీష్ సర్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారేగూడెం జిల్లా పరిషత్ పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి



**నవాబుపేట్ సెప్టెంబర్ 5 (జనం సాక్షి) :** నవాబుపేట్ మండలం పరిధిలోని నాయకుడు గ్రామంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని నారెగుడా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల గ్రామ సర్పంచ్ దీపిక దశరథ్ ఆధ్వర్యంలో గురుపూజ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ దీపిక దశరథ్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి నుండి అంచెలంచెలుగాఎదుగుతూ దేశంలో ఉన్నతమైనటువంటి రాష్ట్రపతిపదవిని అధిరోహించినమహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారి జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం తిరుగుతుందని అన్నారు అటువంటి మహానీయుల అడుగుజాడల్లో నడుచుకుంటూ చదువుకున్న స్కూల్ కి ఉన్న ఊరికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ దీపిక దశరథ్ ఉపసర్పంచ్ వార్డు మెంబర్లు శేఖర్ రెడ్డి రూప పర్మారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మంజుల మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు పద్మ, టీచర్ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు మైపాల్ రెడ్డి, శివరాజ్ బేగరి, కిష్టయ్య, యువకులు రాంరెడ్డి కృష్ణ,రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# పార్టీ కోసం పనిచేస్తున్నవారిని అణిచివేస్తున్నారు

### నిన్నకాక మొన్న వచ్చిన మీకు కాంగ్రెస్ పార్టీ పదవుల ఇస్తే ఉరుకునే ప్రసక్తే లేదు

### ఎమ్మెల్యే కాలె యాదయ్యపై స్థానిక నాయకుల ఫైర్

**నవాబు పేట్ సెప్టెంబర్ 5 ( జనం సాక్షి)** : గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ కార్యకర్తలను విస్మరించి, ఎన్నికల సమయంలో కార్యకర్తలు, నాయకులను ఉపయోగించుకుని అనంతరం పక్కన పెట్టడం సరికాదని నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామా వెంకటరెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షులు కొండల్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం రెండు దశాబ్దాలుగా కష్టపడి పనిచేస్తున్న సీనియర్ నాయకులు, కార్యకర్తలకు ముందుగా మండల స్థాయి పదవుల్లో అవకాశం కల్పించాలని కోరారు. మండల అధ్యక్ష పదవి, పీఏసీఎస్ వంటి ముఖ్యమైన పదవులను పార్టీని నమ్ముకుని నిరంతరం పనిచేసిన సీనియర్ నాయకులకు ఇవ్వాలని అన్నారు. పార్టీలు మారుతూ వచ్చిన వారికి కేవలం వ్యక్తిగత అనుచరులనే కారణంతో పదవులు కట్టబెట్టడం సరికాదని విమర్శించారు పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పించకపోతే మండల కేంద్రంలో రాస్తారోకో, ధర్నా వంటి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. పార్టీ మారిన వారికి పదవులు కట్టబెడితే తమ వర్గానికి చెందిన 22 గ్రామాల సర్పంచులతో కలిసి మండల అధ్యక్ష పదవిలో కొనసాగుతామని పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉన్న గ్రామాల సర్పంచులకు మాత్రమే నిధులు




కేటాయిస్తూ, మిగతా గ్రామాలను పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. మండలంలోని అన్ని గ్రామాలను సమానంగా అభివృద్ధి చేసేలా ఎమ్మెల్యే నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య, సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు కావలి కొండల్ యాదవ్, ఉపాధ్యక్షులు దాన నర్సిములు, స్థానిక సర్పంచ్ నర్సింహారెడ్డి, తిమ్మారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ అంతగిరిపల్లి ప్రభాకర్, ముబారక్ పూర్ గ్రామ సర్పంచ్ జామ జయయ్య, మండల యూత్ ప్రెసిడెంట్ తలారి శేఖర్, ఘనపురం ప్రసాద్, ఉపసర్పంచ్ మల్లేశం, బాల్ రాజ్, నాయకులు లక్ష్మణ్, దశరథ్, అంజయ్య, ప్రభాకర్, భాగయ్య, సంజీవ్ రెడ్డి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## 22/ఏ భూముల సమస్యపై బీజేపీ మహాధీక్ష



**రాజేంద్రనగర్, సెప్టెంబం 5 (జనంసాక్షి) :** 22/ఏ భూముల సమస్యపై హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు, మల్కాజి గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీజేపీ మహాధీక్షలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని భూ బాధితులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, రైతుల నిజమైన ప్రైవేట్ భూములను 22/ఏ నిషేధిత జాబితాలో చేర్చడం అన్యాయమన్నారు. 22/ఏ భూములను వెంటనే సమీక్షించి, అర్హత ఉన్న భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమురయ్య, కిస్మత్ పూర్ మాజీ ఉపసర్పంచ్ నీరుడు శేఖర్ ముదిరాజ్నరుడు పవన్ సాయి, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురువు పూజించబడిన రోజున సమాజం మెరుగవుతుంది

### ట్రస్మా ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం గురువు దైవంతో సమానమని, ఆ గురువు పిల్లల చేత పూజించబడినంత కాలం, ప్రజల చేత గౌరవించబడినంత కాలం ఈ సమాజం నిర్మాణాత్మక పురోభివృద్ధిని సాధిస్తుందని ట్రస్మా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ అనిల్ కుమార్ పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధి హుడా కాలనీ వాణి హైస్కూల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి తెలంగాణ హాకీ సంఘం అధ్యక్షులు కొండ విజయకుమార్ తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు గోడ గడియారాలను అందజేశారు. అనంతరం అనిల్ కుమార్, కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ సమాజంలో అత్యంత గౌరవప్రదమైన వృత్తి అధ్యాపక వృత్తి అని అన్నారు. అందుకే దైవం, జన్మనిచ్చిన తల్లిదండ్రుల తరవాతి స్థానం గురువుదే అని అన్నారు. గురువు తన శిష్యులలోని చీకటి అనే అజ్ఞానాన్ని పారద్రోలి, విజ్ఞానమనే జ్యోతిని వెలిగించి వారి ఉజ్వల భవిష్యత్తుకై నిరంతరం శ్రమిస్తుంటారని తెలిపారు. మనిషి జీవించడానికి గాలి, నీరు, ఆహారం ఎంత అవసరమో సంస్కారవంతంగా జీవించడానికి విద్య కూడా అంతే ముఖ్యం అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ఉమారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రాన్ని దోచుకునేందుకు బీఆర్ఎస్ మళ్లీ 'పన్నాగం'



**మొయినాబాద్: జనంసాక్షి సెప్టెంబర్ 05 :** మళ్లీ దోచుకునేందుకు బీఆర్ఎస్ నాయకులు నక్కవినయాలతో ప్రజలను మోసం చేసేందుకు పన్నాగం పన్నుతున్నారని కాంగ్రెస్ పార్టీ మొయినాబాద్ మండల అధ్యక్షుడు బొలిగిద్ద సత్యనారాయణ ఆరోపించారు. ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలోనే పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధి, సంక్షేమాన్ని సాకారం చేసిందన్నారు. కాంగ్రెస్ పాలనలో అభివృద్ధిని జీర్ణించుకోలేకనే బిఆర్ఎస్ శ్రేణులు రోడ్లపైకెక్కి గాయిగాయి చేస్తున్నారని విమర్శించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ వెంటనే విడుదల చేయాలి



**షేక్‌పేట్ (జనంసాక్షి) :** BRS షేక్పేట డివిజన్ ప్రెసిడెంట్ దుర్గం ప్రదీప్ కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన లో తెలంగాణ ప్రజలకు అన్యాయం జరిగింది అన్నారు, అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కష్టాలని గాలికి వదిలేసి రియల్ ఎస్టేట్ దందాలు చేస్తుందని, బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలకు రిబ్బన్లు కట్ చేస్తున్నారు తప్ప అభివృద్ధిని పట్టించుకోవడంలేదని అన్నారు. గత కొద్ది కాలంగా ఆగిపోయిన విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ ని విడుదల చేయాలని జాబ్ క్యాలెండర్ వెంటనే ప్రకటించాలని, ఆర్ గ్యారంటీలని అమలు చేయాలని లేదంటే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్తారని అన్నారు ఈ కార్యక్రమానికి యూసుఫ్ గూడా మాజీ కార్పొరేటర్ రాజ్ కుమార్ పటేల్, వెంగళరావు నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి దేదీప్య గారు, డివిజన్ సభ్యులు సరస్వతి, అరుణ్, సంతోష్, వెంకట్, రమేష్, కన్న మరియు విద్యార్థులు, యువత, మహిళలు, భారీ ఎత్తున పాల్గొని నిరసన తెలియజేశారు..

# గురువులను సంస్కరించుకోలేని సమాజం ఒక స్మశానమే..

### సైబరాబాద్ సిపి



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** ప్రస్తుత సమాజంలో గురువుల ప్రభావంతగ్గి ఇతర వర్గాల ప్రాధాన్యత పెరుగుతుందని, అయితే గురువులను సంస్కరించుకోలేని సమాజం ఓ స్మశాన వాటికతో సమానమని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ పేర్కొన్నారు. ఈ మేరకు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం గచ్చిబౌలిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు సిపి ఘన సత్కారాన్ని అందించారు. ఇందులో భాగంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందుకున్న ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా పోలీస్ బాస్ మాట్లాడుతూ 'ప్రతి ఒక్కరి జీవితంలో తన తల్లే తొలి గురువు' అని అన్నారు. తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తారని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎంతో ప్రతిభావంతులైన ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. 'విద్యార్థులు ఉన్నతమైన, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడమే ఉపాధ్యాయులకు మనం అందించే గొప్ప బహుమతి' అని ఆయన తెలియజేశారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, రోడ్డు భద్రత, ట్రాఫిక్, మహిళల భద్రత, డ్రగ్స్ నివారణ, సైబర్ నేరాలపై అవగాహన పెంపొందించడంలో ఉపాధ్యాయులు, పోలీసులు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ క్రమంలో సిపి పాఠశాల విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకోవడంతో పాటు సమాజంలో ఎదురవుతున్న వివిధ సమస్యలపై అవగాహన కల్పించారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థి జూడ్ ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై జరిమానాలు విధించాలని విజ్ఞప్తి చేశారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగించేలా అవగాహన కల్పించాలని ఈ విషయంలో పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపేలా సిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనికి స్పందించిన సిపి రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ఏ ఒక్కరి వల్ల మరొకరు ఇబ్బందులు పడడం, నష్టపోవడం ముమ్మాటికి నేరంగా పరిగణించవచ్చని ఆయన అభివర్ణించారు. విద్యార్థిని స్నేహిత మాట్లాడుతూ మహిళలు, బాలికల భద్రతకోసం పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో తమకు వివరించాలని కోరగా మహిళలు, బాలికల రక్షణ కోసం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని తెలిపారు. మహిళలు లేదా బాలికలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా వెంటనే డయల్ 100 లేదా 112 కి ఫోన్ చేసి పోలీసులను సంప్రదించాలని, కచ్చితంగా వారికి తగిన పరిష్కారం లభిస్తుందని సిపి భరోసాను వ్యక్తం చేశారు. మరికొందరు విద్యార్థులు మాట్లాడుతూ తమ పాఠశాలకు వచ్చే మార్గంలో కొందరు వ్యక్తులు డ్రగ్స్ సేవిస్తున్నట్లు కనిపిస్తున్నారని పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దానికి ఆయన స్పందిస్తూ డ్రగ్స్ వినియోగం, విక్రయాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. విద్యార్థులు ఇలాంటి కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా, రోడ్డు దాటే సమయంలో ఏదైనా ఇబ్బంది ఎదురైతే సమీపంలో ఉన్న ట్రాఫిక్ పోలీసులను సంప్రదించి వారి సహాయం తీసుకోవాలని విద్యార్థినులకు సిపి డాక్టర్ రమేష్ సూచించారు. విద్యార్థి నిఖిల్ మాట్లాడుతూ ఒక రోజు గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి ఓటిపి చెప్పాలని కోరగా, చెప్పిన వెంటనే తన ఖాతానుంచి 4 వేల రూపాయలు దొంగిలించబడ్డాయని సిపి దృష్టికి తీసుకువచ్చాడు. ఇలాంటి మోసాలనుంచి ఎలా జాగ్రత్త పడాలని ప్రశ్నించాడు. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఫోన్ చేసి ఓటిపి, బ్యాంక్ వివరాలు, పిన్ లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా పోలీసులను సంప్రదించాలని, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను పోలీస్ బాస్ డాక్టర్ ఎం. రమేష్ ఘనంగా సత్కరించారు. హెచ్ ఎమ్ రెహానా బేగం, ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు మునీర్ అహ్మద్ ను ఆయన ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డిసిపి రితిరాజ్, మాదాపూర్ ఏసిపి శ్రీధర్, రాయదుర్గం ఎస్ హెచ్ ఓ భూపతి, పోలీసు అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పాలన శిలా ఫలకాలకే పరిమితం

### 5 ఏళ్లలో మీరేం చేశారు..?

### మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి ఫైర్

**తాండూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి) :** బీఆర్ఎస్ పాలన శిలా ఫలకాలకే పరిమితం అయిందని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డిపేర్కొన్నారు.శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బీఆర్ఎస్ పాలన శిలా ఫలకాలకే పరిమితం. ఐదేళ్లలో మీరేమి చేశారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి పరుగులు పెడుతోందని అన్నారు.గబర్ గబర్ కాకండి, నియోజకవర్గంలో అభివృద్ధిని చూడండి. రెండు సంవత్సరాలలో మరింత అభివృద్ధి చేస్తాం. కమిషన్ల పాలన బీఆర్ఎస్ ది, అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం. యాలాల, బషీరాబాద్ మండలాల్లో అభివృద్ధిని చూడండి. అభివృద్ధి అంటేనే మనోహర్ రెడ్డి అని అన్నారు.ఉత్తుత్తి జీవోలతో మోసపు పాలన చేసింది బీఆర్ఎస్. నరేందర్ గౌడ్ వార్డులో అభివృద్ధి ఏమైంది? ఇసుక, మట్టి దందానే మీ అభివృద్ధి కదా. ఇంటిగ్రేటెడ్ స్కూల్, బైపాస్ రోడ్డు, డాక్ బంగ్లా పనులు ఏమయ్యాయి అభివృద్ధి చేశామని సంకలు గుద్దుకుంటున్నారు అని ఎద్దేవా చేశారు.అడుగడుగునా అభివృద్ధి కాంగ్రెస్ హయాంలోనే సాధ్యం. మచ్చలేని వ్యక్తి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి. బీఆర్ఎస్ నాయకులు కళ్లు తెరిచి చూడండి" అని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి అడ్వకేట్ గోపాల్, కౌన్సిలర్ పైసలు ఉన్నారు.



## తాండూరు ప్రజలకు అందుబాటులో అత్యాధునిక ఫిజియోథెరపీ సేవలు

### డాక్టర్ నిఖిల్స్

### సెంటర్ ను ప్రారంభించిన పైలట్ రోహిత్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి) :** తాండూరు పట్టణంలోని ఫ్లై ఓవర్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ నికిల్స్ ఫిజీయో తెరఫి ను తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి శనివారం ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సెంటర్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సెంటర్ లో అందుబాటులో ఉండే ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సెంటర్ నిర్వాహకులు, వైద్య సిబ్బంది, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్

**తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ**

**51 శాతం ఫిట్‌మెంట్‌తో 2వ పీఆర్సీ సహా 5 ప్రధాన డిమాండ్లు**



**ముషీరాబాద్, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 10న 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తెలిపారు. ఈ మేరకు శనివారం కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను కమిటీ డిప్యూటీ సెక్రటరీ జనరల్స్, టీఎన్జీవోస్ జనరల్ సెక్రటరీ ముజీబ్ హుస్సేని, టిజిఓస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ బి. శ్యామ్ సంయుక్తంగా ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం ఇకపై జాప్యం చేయకుండా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల ప్రధాన డిమాండ్లలో 51 శాతం ఫిట్‌మెంట్‌తో 2వ పీఆర్సీని వెంటనే విడుదల చేయడం, పెండింగ్‌లో ఉన్న ఆరు డీఏలను తక్షణమే చెల్లించడం, ఉద్యోగులకు సంబంధించిన రూ.10 వేల కోట్ల పెండింగ్ బిల్లులను విడుదల చేయడం, నూతన ఉద్యోగుల ఆరోగ్య పథకం (టీజీఎహెచ్ఎస్)ను సమర్థవంతంగా అమలు చేయడం, కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం ను పునరుద్ధరించడం ఉన్నాయని తెలిపారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. ఉద్యోగుల ఐక్యతను చాటేలా సెప్టెంబర్ 10న నిర్వహించనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, గెజిటెడ్ అధికారుల సంఘాల నాయకులు, ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా టిజిఈజెఏసి చైర్మన్ ఎస్. విక్రమ్ కుమార్, కన్వీనర్ ఎం.బి. కృష్ణ యాదవ్, హైదరాబాద్ సిటీ చైర్మన్ కె. శ్రీకాంత్, కన్వీనర్ భీమ్ సింగ్, రంగారెడ్డి జిల్లా చైర్మన్ డా. రామారావు, సెక్రటరీ శ్రీనేష్ నోరి తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగుల ఐక్యతను మరింత బలోపేతం చేసి, పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమిష్టిగా పోరాడతామని టిజిఈ జెఏసి నాయకులు స్పష్టం చేశారు.

## భద్రేశ్వర ఆలయ అభివృద్ధిపై తప్పుడు ప్రచారాలు తగదు

**ఆలయ రెనివేషన్ కమిటీ మాజీ చైర్మన్ పటేల్ కిరణ్ ఫైర్**



**తాండూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి ) :** తాండూరులోని భద్రేశ్వర ఆలయ ప్రాంగణ అభివృద్ధి, అన్నదాన సత్రం నిర్మాణంపై బీఆర్ఎస్ నాయకులు పటేల్ కరుణాకర్ కావాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆలయ మాజీ చైర్మన్ పటేల్ కిరణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పటేల్ కిరణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే బూయని మనోహర్ రెడ్డి నియోజకవర్గంలో అన్ని వర్గాల సంక్షేమానికి, దేవాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. భద్రేశ్వర ఆలయ అభివృద్ధి పనుల కోసం ఎమ్మెల్యే ఇప్పటికే రూ.40 లక్షల ప్రొసీడింగ్స్ మంజూరు చేశారు, త్వరలోనే మరో రూ.20 లక్షల నిధులు అందజేస్తారు. వీరశైవ సమాజానికి ఇచ్చిన మాట ప్రకారం రూ.25 లక్షల నిధులు కూడా త్వరలోనే విడుదలవుతాయని తెలిపారు.దేవాలయంలో అన్నదాన సత్రాన్ని ఎంతో ప్రతిష్ఠాత్మకంగా స్వల్ప వ్యవధిలోనే నిర్మించి అందుబాటులోకి తెచ్చాము. ఈ నిర్మాణంలో బసవరాజ్ సార్, వీరశైవ సమాజ నాయకులు, యువత, భజన మండలి సభ్యులు ఎంతో సహకరించారు. భజన మండలి సభ్యులు రూ.1,01,016 విరాళంగా ఇచ్చారు. సమాజం ద్వారా సేకరించిన నిధులన్నీ ఆలయ అభివృద్ధికి పారదర్శకంగా వినియోగించాము" అని వివరించారు. రథ సామాగ్రి భద్రపరిచే షెడ్డు నిర్మాణానికి సంబంధించి నాయకుడు లింగదల్లి రవి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాము, ఆ పని కూడా త్వరలోనే పూర్తవుతుంది. ప్రచార ఆర్భాటాల కోసం స్థాయికి మించి మాట్లాడటం తగదన్నారు ఓపిక పడితే ఎమ్మెల్యే నాయకత్వంలో అభివృద్ధి పనులన్నీ క్రమంగా పూర్తవుతాయని పటేల్ కిరణ్ హితవు పలికారు.

# అన్నార్థుల ఆకలి తీరుస్తూ ఆదర్శంగా నిలుస్తున్న 'హోప్ ఫౌండేషన్'

**ఘనంగా 200వ వారం 'మహా అన్నదాన యజ్ఞం**

**4,000 మందికి పైగా కడుపునిండా అన్న ప్రసాద వితరణ**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 5: (జనంసాక్షి) :** "మానవ సేవే మాధవ సేవ" అన్న పరమోన్నత సిద్ధాంతాన్ని మాటల్లో కాక చేతల్లో చూపుతూ, సమాజ హితమే శ్వాసగా సాగుతున్న హోప్ ఫౌండేషన్ మరో మహత్తర మైలురాయిని అధిగమించింది. గత 200 వారాలుగా ఒక్క ఆదివారం కూడా విరామం లేకుండా నిరంతరాయంగా సాగుతున్న అన్నదాన మహా యజ్ఞంలో భాగంగా, గంగారంలోని ఫౌండేషన్ కార్యాలయం వద్ద నిర్వహించిన 200వ వారం ప్రత్యేక మహా అన్నదానం అత్యంత వైభవంగా జరిగిందని హోప్ ఫౌండేషన్ ఛైర్మెన్ కొండ విజయకుమార్ తెలిపారు. చందానగర్-గంగారం ప్రధాన రహదారిలో వెల్లివిరిసిన ఈ సేవా కార్యక్రమంలో పండుగ వాతావరణం నెలకొంది. నిరుపేదలు, అనాథలు, వృద్ధులు, వితంతువులు, నిత్య శ్రామికులైన భవన నిర్మాణ కార్మికులు, ఆటో డ్రైవర్లు సహా దాదాపు 4,000 మందికి పైగా స్వచ్ఛమైన ప్రేమతో విందు భోజనం అందించారు.

**ఆకలి లేని సమాజమే మా లక్ష్యం: కొండ విజయ్ కుమార్**

ఈ మహత్తర సందర్భాన్ని పురస్కరించుకుని హోప్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండ విజయ్ కుమార్ ఉద్వేగభరితంగా మాట్లాడుతూ "ఈ నగరంలో ఏ ఒక్క నిరుపేద కూడా ఆకలితో అలమటించకూడదన్న పవిత్ర సంకల్పంతో మొదలైన చిన్న అడుగు ఇది. నేడు దిగ్విజయంగా 200వ వారానికి చేరిందంటే అది మా ఒక్కరి శ్రమ కాదు; సమాజం మాపై ఉంచిన నమ్మకం, అభిమానుల నిస్వార్థ సహకారం. ఆకలి కేకలు లేని



సమసమాజ నిర్మాణమే ధ్యేయంగా ఈ అన్నదాన యాత్రను మునుముందు మరింత విస్తరిస్తాం," అని స్పష్టం చేశారు. నిరుపేదల ఆకలి తీరుస్తూ సమాజానికి స్ఫూర్తిప్రదాతగా నిలుస్తున్న హోప్ ఫౌండేషన్ సేవా నిరతిని స్థానిక ప్రజాప్రతినిధులు, యువజన, మహిళా సంఘాల నేతలు ముక్తకంఠంతో కొనియాడారు. 200 వారాల పాటు అలుపెరగని సంకల్పంతో సేవలందించడం ఒక అద్భుత రికార్డు అని శ్లాఘించారు.ఈ వేడుకలో హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు, స్వచ్ఛంద సేవకులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.



## నాగారం ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభం**

**విద్యతో పాటు సంస్కారం కూడా అవసరమని వక్తల సూచన**




**కీసర, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** కీసర మండలం నాగారం ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో వారి పాత్ర అమూల్యమని వక్తలు పేర్కొన్నారు. కీసర మండలం నాగారం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.సి.రాములు, నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, మాజీ కౌన్సిలర్ పంగ హరిబాబు, శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధానోపాధ్యాయులు అరిందం జ్యోతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి.సి.రాములు మాట్లాడుతూ.. లాయర్, డాక్టర్, టెక్నాలజీ నిపుణులు వంటి వివిధ వృత్తుల్లో ఉన్నవారు తమ వృత్తిని గొప్పగా భావిస్తారని, అయితే వారందరినీ తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని అన్నారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ వృత్తి అత్యంత గౌరవప్రదమైనదని పేర్కొన్నారు. మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు విద్యతో పాటు సంస్కారం కూడా అలవరచుకోవాలని, తమ పాఠశాల, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మాజీ ప్రధానోపాధ్యాయులు అరిందం విద్య యొక్క ప్రాముఖ్యత, ఉపాధ్యాయుల బాధ్యతలను వివరించారు. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రాజ్యలక్ష్మి, అరవింద్ కుమార్, మాలోత్ నాయక్, శ్రీదేవి, సుమతి, వందన, వరమ్మ, రఘు, అజీజ్ అహ్మద్, రమా, సత్యశ్రీ, పద్మ, అర్చన, కమల, సంజయ్ రాణి, గాయత్రీ, సుప్రజ, కార్యాలయ సిబ్బంది ఇందిర, లక్ష్మి, విద్యా వాలంటీర్లు స్వప్న, అల్కా, పావని, పవిత్ర, విశాలి, దివ్య పాల్గొన్నారు.

## ఘనంగా రాధాకృష్ణన్ జయంతి వేడుకలు

**పీఆర్టీయూ టీఎస్ ఆధ్వర్యంలో నివాళులు**



కీసర, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) : పీఆర్టీయూ టీఎస్ మేడ్చల్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కీసర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కాంస్య విగ్రహానికి ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. రాధాకృష్ణన్ ఆశయాల మేరకు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తూ వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయునిగా జీవితాన్ని ప్రారంభించి దేశ అత్యున్నత పదవిని అలంకరించిన రాధాకృష్ణన్ ఉపాధ్యాయ లోకానికి గౌరవం తీసుకొచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకర భిక్షం గౌడ్ మాట్లాడుతూ.. రాధాకృష్ణన్ అడుగుజాడల్లో నడుస్తూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం గురువుల ప్రధాన కర్తవ్యమన్నారు. అనంతరం మేడ్చల్ జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన పలువురిని ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పేరి వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు యర్కల రామేశ్వర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురుప్పల ఆనంద్ రెడ్డి, కీసర మండల అధ్యక్షుడు చీర యాదగిరి, మాజీ ఎంపీటీసీ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు రమేష్ గుప్తా, రామ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఈ. వెంకట్ రెడ్డి, మహేష్, గోపాల్, బాలకృష్ణ, శ్రీనివాసులు, నవోదయ పాఠశాల ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.



# గురువుల పాత్ర వెలకట్టలేనిది

## నోముల వసంత రెడ్డి

### సెరినిటీలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కీసర, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** సమాజ నిర్మాణంలోనూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలోనూ గురువుల పాత్ర వెలకట్టలేనిదని నాగారం సెరినిటీ పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత రెడ్డి అన్నారు. కీసర మండలంలోని నాగారం సెరినిటీ పాఠశాలలో శనివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 138వ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ముఖ్య కార్యదర్శి నోముల వసంత రెడ్డి పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధికి, దేశ భవిష్యత్తు నిర్మాణానికి ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంపొందించడమే కాకుండా మంచి విలువలు, క్రమశిక్షణను అలవర్చే బాధ్యత కూడా గురువులదేనని అన్నారు. ప్రతి విద్యార్థి విజయానికి వెనుక ఉపాధ్యాయుల కృషి ఉంటుందని కొనియాడారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి అభినందించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ విద్యార్థులు ప్రత్యేక ప్రదర్శనలు ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గురువే భవిష్యత్ తరాలకు మార్గదర్శి

### స్వామి వివేకానంద పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం




**పెద్దేముల్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**గురువే భవిష్యత్ తరాలకు మార్గదర్శి అని సెప్టెంబర్ 5న నిర్వహించే,డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని శనివారం పెద్దేముల్ మండల కేంద్రంలోని స్వామి వివేకానంద పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యనుఅందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ఉపాధ్యాయులను,పాఠశాల ప్రిన్సిపాల్ పీ.జయంతి కరెస్పాండెంట్ కె. కరుణాకర్ రెడ్డి.ఆధ్వర్యంలో,ఉపాధ్యాయులందరికి ఘనగా సన్మానించి,వారి సేవలను అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .ఒక డాక్టర్‌ను, ఇంజనీర్‌ను, ఉన్నత స్థాయికి ఎదిగే వ్యక్తిని తయారు చేయడంలో గురువు పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ప్రతి గురువు తన విద్యార్థి ఉన్నత భవిష్యత్తును చూడాలనికోరుకుంటారని, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని పేర్కొన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ తత్వవేత్త, విద్యావేత్త సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. పాఠశాల ఉపాధ్యాయులు హరిశధన్ రెడ్డి, అశోక్, సునీత, వెంకట లక్ష్మి, అఫసానా, కల్పనా, నిర్మల, అంజలి, నరేష్ రెడ్డి విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# గురువుల సేవలు సమాజానికి దిక్సూచి

## ఎన్.బి.సుదర్శన్ ఆచార్య

### ఎల్.ఐ.బి.ఆర్. స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కీసర, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని ఎల్.ఐ.బి.ఆర్. స్కూల్ ఛైర్మన్ ఎన్.బి. సుదర్శన్ ఆచార్య అన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కీసర మండలం రాంపల్లి ఎక్స్ రోడ్‌లోని ఎల్.ఐ.బి.ఆర్. స్కూల్‌లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ఛైర్మన్ ఎన్.బి. సుదర్శన్ ఆచార్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల్లో జ్ఞానాన్ని నింపి, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో గురువులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయుల సేవలు దిక్సూచిలా నిలుస్తాయని అన్నారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ స్వర్ణలతా రావు మాట్లాడుతూ.. విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఉపాధ్యాయులే పునాది అని పేర్కొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ హెచ్.బి. రాధారెడ్డి అధ్యక్షత వహించి ఉపాధ్యాయుల ప్రాముఖ్యతను వివరించారు. అజ్ఞానపు చీకట్లను తొలగించి జ్ఞానదీపాలు వెలిగించే మహోన్నత బాధ్యత గురువులదేనని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభివృద్ధికి మూలస్తంభాలైన గురువుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థుల్లో వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.






# గురువుల సేవలు చిరస్మరణీయం

### సాయి సిద్ధార్థ హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**కీసర, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :**

విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే గురువుల సేవలు చిరస్మరణీయమని సాయి సిద్ధార్థ హైస్కూల్ డైరెక్టర్లు సత్య కల్లూరి, మాహి కల్లూరి అన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో వారు పాల్గొని ఉపాధ్యాయులను అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తల్లి పిల్లలకు జన్మనిస్తే, ఉపాధ్యాయులు వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేస్తారని అన్నారు. విద్యార్థులకు జ్ఞానాన్ని అందిస్తూ, మంచి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే గురువుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విజయానికి వెనుక ఉపాధ్యాయుల అంకితభావం, సహనం, కృషి దాగి ఉంటాయని కొనియాడారు. అనంతరం బోధన, బోధనేతర సిబ్బందిని సన్మానించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయుల కోసం నిర్వహించిన ప్రత్యేక ఆటలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొంది.







# గురువుల సేవలు సమాజానికి ఆదర్శం : బెలిదే రమేష్ గుప్తా

### రాధాకృష్ణన్ విగ్రహానికి నివాళులు



**కీసర, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా కీసర మండల కేంద్రంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కీసర మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ కాంస్య విగ్రహానికి మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఉపాధ్యాయుల సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన రమేష్ గుప్తా, సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను ఉపాధ్యాయులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. అనంతరం కీసరలోని నవోదయ పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయుల బృందాన్ని ఘనంగా సన్మానించారు. వారి సేవలను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.





# గత పదేళ్ల పాలనలో తెలంగాణను అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్



### ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును అడ్డుకున్నది మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డే..

**మర్పల్లి సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** గత పదేళ్ల పాలనలో తెలంగాణను అప్పుల కుప్పగా మార్చింది బిఆర్ఎస్ అని మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. శుక్రవారం మర్పల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మల సురేష్ యాదవ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు సబితా ఇంద్రారెడ్డి, మెతుకు ఆనంద్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ సందర్భంగా సురేష్ యాదవ్‌తో పాటు సర్పంచ్ రామేశ్వర్, నాయకులు సుభాష్ యాదవ్, కృష్ణారెడ్డి, రవీందర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు రఫియుద్దీన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అనేక అవకాశాలు కల్పించి ఉన్నత స్థాయికి తీసుకెళ్లిందన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆమెను ఆప్యాయంగా 'చేవెళ్ల చెల్లెమ్మ'గా పిలిచారని, అనేక ప్రభుత్వ కార్యక్రమాలను చేవెళ్ల నుంచే ప్రారంభించి ఆమెకు అరుదైన గౌరవం కల్పించారని గుర్తుచేశారు. అయితే స్వలాభం, ఆస్తుల పరిరక్షణ కోసమే సబితా ఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి పలువురు ఎమ్మెల్యేలతో కలిసి బీఆర్ఎస్‌లో చేరారని ఆరోపించారు. ప్రతిపక్ష నేత హోదా కోల్పోతారని, కాంగ్రెస్‌ను వీడవద్దని భట్టి విక్రమార్క వంటి నాయకులు విజ్ఞప్తి చేసినప్పటికీ పార్టీ మారారని విమర్శించారు.

**అభివృద్ధి కనిపించడంలేదా? :** వికారాబాద్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ.600 కోట్ల నిధులు మంజూరయ్యాయని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మర్పల్లి మండల కేంద్రంలో సుమారు రూ.40 కోట్లతో రోడ్డు పనులు జరుగుతున్నాయని, మిషన్ భగీరథ పైప్‌లైన్లు, విద్యుత్ తదితర పనుల కారణంగా కొంత ఆలస్యం జరుగుతున్నప్పటికీ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. అభివృద్ధి జరుగుతున్న అదే రోడ్డుపై సమావేశం నిర్వహించి కూడా అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రతిపక్షాలను ప్రశ్నించారు. మండలానికి 976 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని తెలిపారు. మంత్రి కొండా సురేఖపై సబితా ఇంద్రారెడ్డి చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా తప్పుబట్టారు. సొంత కూతురిని ఇంటి నుంచి బయటకు పంపిన సమయంలో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.

# బండారి లేఔట్ డివిజన్(275)లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



**నిజాంపేట్ సెప్టెంబర్ 5 జనం సాక్షి :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బండారి లేఔట్ డివిజన్ రాజీవ్ గృహకల్ప వద్ద సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసు వరగాని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రనాయక్ చోహన్ హాజరై సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో చేపడుతున్నామని తెలిపారు. స్థానిక ప్రజలు సీసీ రోడ్డు పనులు ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మార్తమ్మ, చిన్ను, రమేష్, రాజేష్, మొయినుద్దీన్, సరితా, సైదులు గౌడ్ , పాస్టర్ జాషువా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### సెప్టెంబర్ 10న 'చలో హైదరాబాద్'
### టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ
### ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు భారీగా పాల్గొనాలని పిలుపు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీజీఈజేఏసీ చైర్మన్ రవి ప్రకాశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం టీజీఈజేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న నిర్వహించనున్న "చలో హైదరాబాద్" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్ల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న ఈ కార్యక్రమంలో అన్ని శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీఈజేఏసీ ప్రధాన కార్యదర్శి వినోద్, అదనపు ప్రధాన కార్యదర్శి వై.రామేశ్వర్ గౌడ్, కో చైర్మన్ బి.వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు ఆనంద్ రెడ్డి, విఠల్, మదన్ రెడ్డి, రాజు, పీఆర్‌టీయూ టీఎస్ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రెడ్డి, ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి విఠల్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా టీఎన్‌జీవోస్ కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షుడు కార్తీక్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె.ఆనంద్ కార్యాలయంలో కూడా "చలో హైదరాబాద్" పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జీవోస్ జిల్లా కార్యదర్శి భరత్ కుమార్, కోశాధికారి శేషసాయి గిరికాంత్, మహిళా సంయుక్త కార్యదర్శి కె. అశ్విని, కలెక్టరేట్ యూనిట్ కార్యదర్శి ఎల్. అక్షయ్ కుమార్, నాగరాజ్, అబ్రహం, ఉమాకాంత్, కిషోర్, శివ తదితరులు పాల్గొన్నారు. ఉద్యోగుల హక్కుల సాధన కోసం చేపడుతున్న ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ఉద్యోగులు సంఘీభావం ప్రకటించాలని నాయకులు కోరారు.






# ఉపాధ్యాయులే విద్యార్థుల విజయాలకు పునాది

### ఏటీఎం పురుషోత్తం రెడ్డి
### నారాయణ ఒలింపియాడ్ స్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**కీసర, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని నారాయణ విద్యాసంస్థల సికింద్రాబాద్ జోన్ ఏజీఎం పురుషోత్తం రెడ్డి అన్నారు. నాగారంలోని నారాయణ ఒలింపియాడ్ స్కూల్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సికింద్రాబాద్ జోన్ ఏజీఎం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడమే కాకుండా వారి వ్యక్తిత్వ వికాసానికి మార్గనిర్దేశం చేసే బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. సమాజాభివృద్ధికి గురువుల సేవలు అమూల్యమని పేర్కొన్నారు. ఈ-చాంప్స్ కోఆర్డినేటర్ దీప్తి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో గొప్పదని కొనియాడారు. ప్రిన్సిపాల్ శోభారెడ్డి మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి విజయానికి వెనుక ఉపాధ్యాయుల అంకితభావం, సహనం, నిరంతర శ్రమ ఉంటాయని తెలిపారు. ఏఓ మనోజ్ మాట్లాడుతూ.. విద్యా ప్రమాణాల పెంపుతో పాటు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలను పెంపొందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను గుర్తించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దౌల్తాబాద్ విద్యార్థి గర్జనకు వెళ్తున్న మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్



**బొంరాస్ పేట, సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** దౌల్తాబాద్ మండల కేంద్రంలో విద్యార్థి గర్జన కార్యక్రమానికి వెళుతున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని శనివారం బొంరాస్ పేట మండల పరిధిలోని భోజన్న గడ్డ తండా శివారులో పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఆయనను తరలిస్తున్న తరుణంలో పోలీసు వాహనం మొరాయించడంతో అక్కడున్న కార్యకర్తలు వాహనాన్ని ముందుకు తోసిన ఫలితం లేకుండా పోయింది. చివరకు వేరే వాహనాన్ని రప్పించి అందులో తరలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పట్నం మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఇప్పటివరకు మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఉద్యోగాల జాడలేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరోవైపు విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో అప్పులు చేసి కళాశాలలకు ఫీజులు కడుతున్న పరిస్థితులు తలెత్తేయని విమర్శించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గానికి వచ్చిన ప్రతిసారి అక్రమంగా అరెస్టు చేయడం ఏమిటని ప్రశ్నించారు. అభివృద్ధికి తాము అడ్డు కాదని వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కోట్ల యాదగిరి, మహేందర్ రెడ్డి, చాంద్ పాషా, విష్ణువర్ధన్ రెడ్డి, మడిగే శ్రీనివాస్, రవి గౌడ్ , మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా గురుపూజోత్సవం

**మల్కాజిగిరి సెప్టెంబర్ 5 (జనం సాక్షి) :** మల్కాజిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లయన్స్ క్లబ్ హైదరాబాద్ ఎవరెస్ట్, కలాం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బండి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు.సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకమని గౌరవ అతిథి, విశ్రాంత ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠాలను శ్రద్ధగారిని, విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు తమదైన శైలిలో ఆట పాటలతో ఆహుతులను అలరించారు.కార్యక్రమంలో కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు బుచ్చన్న, కార్యదర్శి వెంకట్‌రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రఘు, వీరస్వామి, రవీందర్, హిందీ అధ్యాపకుడు డాక్టర్ జగన్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్స్ ప్రతినిధులు రఘు, వీరస్వామి తమ పుట్టినరోజు వేడుకలను కళాశాలలో కేక్ కట్ చేసి జరుపుకొన్నారు.

## ఘనంగా టీచర్స్ డే వేడుకలు




**మహేశ్వరం,ఆగస్టు5(జనంసాక్షి) :** మహేశ్వరం మండలంలోని అవేర్ మాధవన్ జీ ఎడ్యుకేషన్ లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంత్ రావు మాట్లాడుతూ...విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.సమాజ అభివృద్ధికి ఉపాధ్యాయుల అందించే సేవలు అమూల్యమైనవన్నారు.ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల డైరక్టర్ హరి ప్రసాద్,ప్రిన్సిపాల్ స్వాతి,శ్వేత, ఫిజియోథెరపీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ మనొగ్నా, లెక్చరర్లు మహిపాల్,నాగస్వతి,విమల హైమవతి,మల్లయ్య,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ దండుమైలారంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### 20 మంది ఉపాధ్యాయులకు ఘన సన్మానం




**ఇబ్రహీంపట్నం , సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** భారతదేశ తొలి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతి, దార్శనికుడు, భారతరత్న ఆచార్య సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులతో పాటు పాఠశాల సిబ్బందిని కలుపుకొని మొత్తం 20 మందిని ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులందరికీ శాలువాలు కప్పి, జ్ఞాపికలు, బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని, వారి సేవలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీల అమలులో వైఫల్యం

### ప్రజలను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం: చామకూర మహేందర్ రెడ్డి

### నోబుల్ స్కూల్ సెంటర్‌లో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వంటావార్పు



**జవహర్ నగర్, సెప్టెంబర్ 5: (జనంసాక్షి) :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చామకూర మహేందర్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనను నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జవహర్ నగర్‌లోని నోబుల్ స్కూల్ సెంటర్‌లో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళలు, యువకులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై రోడ్డుపైనే వంటావార్పు చేపట్టి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం చామకూర మహేందర్ రెడ్డి, జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య, బీఆర్ఎస్ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్, మాజీ కార్పొరేటర్లు మహిళలతో కలిసి రోడ్డుపైనే భోజనం చేశారు. చామకూర మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద ఇస్తామని హామీ ఇచ్చిన తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం చేస్తామని ఇచ్చిన హామీ కూడా అమలుకు నోచుకోలేదన్నారు. అలాగే కేసీఆర్ కిట్ పథకాన్ని నిలిపివేయడంతో గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, విద్యార్థినులకు ఇస్తామని హామీ ఇచ్చిన స్కూటీల పంపిణీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పింఛన్లే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా చేసిందేమీ లేదని ఆరోపించారు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదుర్కోవాల్సి వస్తుందని మహేందర్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, ఆలూరి సంగీత రాజశేఖర్, పల్లపు రవి, బండకింది ప్రసాద్ గౌడ్, సింగన్న బాలరాజు, సిద్ధులు యాదవ్, జలంధర్, పొలాస అశోక్, పొలాస సాయి, మూల సోమయ్య గౌడ్, శ్రీరాములు, వెంకటేష్ గౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ హైమద్ భాషా, మహమ్మద్ సాదిక్, యువజన నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉన్నత విద్యకు దూరమైన వారికి సువర్ణావకాశం

### సీఆర్‌పీఎఫ్ క్యాంపస్‌లో బీఆర్ఏఓయూ స్టడీ సెంటర్ ఏర్పాటు 9న దరఖాస్తులకు గడువు.. బిఏ, బి.కామ్, బి.ఎస్సి, కోర్సుల్లో ప్రవేశాలు

**జవహర్‌నగర్, సెప్టెంబర్ 5: (జనంసాక్షి) :** ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆసక్తి ఉండి వివిధ కారణాలతో చదువును మధ్యలో నిలిపివేసిన వారికి దూరవిద్య ద్వారా మరోసారి విద్యను కొనసాగించే సువర్ణావకాశం లభిస్తోందని సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్ డీఐజీ డా. బి. వీర్రాజు తెలిపారు. జవహర్‌నగర్‌లోని సీఆర్‌పీఎఫ్ క్యాంపస్‌లో డా. బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. స్థానిక సీఆర్‌పీఎఫ్ గ్రూప్ సెంటర్‌లోని మెన్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీఐజీ డా. బి. వీర్రాజు మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ చదివి వివిధ కారణాలతో ఉన్నత విద్యను కొనసాగించలేకపోయిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాలు, జవహర్‌నగర్, పరిసర ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగులు, రెగ్యులర్ కళాశాలకు వెళ్లలేని అభ్యర్థులకు దూరవిద్య ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ స్టడీ సెంటర్ ద్వారా బి.ఏ., బి.కామ్., బి.ఎస్సి. తదితర డిగ్రీ కోర్సులను అభ్యసించే అవకాశం ఉంటుందని తెలిపారు. బి ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తరగతులను ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్ విధానంలోనూ నిర్వహిస్తారని చెప్పారు.



సీఆర్‌పీఎఫ్‌లో విధులు నిర్వహిస్తూ అంగవైకల్యానికి గురైన జవాన్లకు కూడా యూనివర్సిటీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని డీఐజీ తెలిపారు. వారికి ఫీజులో రాయితీ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్య ద్వారా వారి భవిష్యత్తును మరింత మెరుగుపరుచుకునేందుకు ఈ అవకాశం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ నెల 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసుకునే సమయంలో 10వ తరగతి సర్టిఫికెట్, ఇంటర్మీడియట్ 12వ తరగతి డిప్లొమా సర్టిఫికెట్, ఆధార్ కార్డు తదితర ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు.

# బిఆర్ఎస్ పాలనలో హామీలు గాలికొదిలిన మంచిరెడ్డికి కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక అర్హత లేదు : మార సురేష్



**ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 5(జనం సాక్షి)** పది సంవత్సరాల బి ఆర్ ఎస్ ఫార్మ్‌హౌస్ పాలనకు, ప్రస్తుత కాంగ్రెస్ 1000 రోజుల ప్రజాపాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తెలంగాణ ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార సురేష్ అన్నారు. శనివారం రోజున రంగారెడ్డి జిల్లా మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నర్సింహా గౌడ్, బుట్టి కృష్ణ, వార్డు సభ్యులతో కలసి మార సురేష్ మాట్లాడారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, రాష్ట్రంలో మిగులు బడ్జెట్‌ను అప్పుల కుప్పగా మార్చారని విమర్శించారు. గతంలో చేయలేని పనులను నేడు ప్రజా ప్రభుత్వం 1000 రోజుల్లోనే చేసి చూపిస్తుంటే మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డికి కనబడటం లేదా అని ప్రశ్నించారు. సోనియా గాంధీ అందించిన తెలంగాణను ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు ఇవ్వలేని స్థితికి దీ=ూ తీసుకొచ్చిందని, రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ప్రతీ నెల 1వ తారీఖునే జీతాలు చెల్లిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రేషన్ కార్డులు ఇవ్వకుండా పేదలను మోసం చేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే 8 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంతో పాటు 15 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని స్పష్టం చేశారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, 500కే గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్, వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వివరించారు. రైతుల రుణమాఫీ పూర్తి చేయడంతో పాటు, సన్న బియ్యం, సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తూ ప్రజా ప్రభుత్వం ఆదుకుంటోందన్నారు. కెసిఆర్ కుటుంబం ఉద్యోగాలు పొంది నిరుద్యోగులను మోసం చేస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 1000 రోజుల్లోనే 72,000 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని గుర్తుచేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి సహకారంతోనే నియోజకవర్గంలోని గ్రామాలు మళ్లీ అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని, గత కాంగ్రెస్ హయాంలో ఆరుట్లలో జరిగిన అభివృద్ధి పనులే దానికి నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు సభ్యుడు ఎండి ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు ఆర్ల మల్లేష్, ఆమంచ జగన్ తదితరులు పాల్గొన్నారు.

# నీళ్లు నిధులను కొడంగల్‌కు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ధారాధత్వం తీసుకున్నారా?

**పైలెట్ రోహిత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**

**ఆత్మ అభిమానాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరికాదు**




**తాండూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి)** మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని బీఆర్ఎస్ కౌన్సిలర్లు ఇర్షాద్, సురేష్ నాయకులు ఆసిఫ్, సంతోష్ గౌడ్ లు అన్నారు. శనివారం తాండూరు పట్టణం మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ లు ,నాయకులు మాట్లాడుతూ ఓటుకు నోటు అంశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లి వచ్చిన విషయం కాంగ్రెస్ నేతలు మరిచినట్లున్నారన్నారు. పైలెట్ రోహిత్ రెడ్డి పై డ్రగ్స్ కేసు,డ్రగ్స్ కేసు అంటూ కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను మానుకోవాలన్నారు. డ్రగ్స్ కేసు విచారణకు రాకముందే దానిపై తీర్పు వెలుపడక ముందే ఈ విధంగా ఒక వ్యక్తి ఆత్మ అభిమానాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. తాండూరు నీళ్లు నిధులను కొడంగల్‌కు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ధారాధత్వం చేస్తున్నారన్నారు. తాండూరు ప్రభుత్వ ఆసుపత్రిని కొడంగల్ కు మార్చేస్తున్నారన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూల్ తాండూర్ కు వస్తే దానిని కొడంగల్లోని లగ్గచర్ల ప్రాంతంలో ఏర్పాటు చేయడానికి తీసుకు వెళ్లడం జరిగిందన్నారు. కాగ్నా నీళ్లను తాండూరు వాసులకే సరిపోవు లేవని అదనంగా కొడంగల్ యాలాల్ మండలాలకు సరఫరా చేస్తామనడం హాస్యాస్పదమని అన్నారు. కొడంగల్ కు తరలించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నా న్నారు. నర్సింగ్ కాలేజీ కోసం రోహిత్ రెడ్డి అహర్నిశలు కష్టపడి తాండూరు కు తీసుకొని వస్తే దాంట్లో కొడంగల్ మెడికల్ కాలేజీ నిర్వహిస్తూ నర్సింగ్ కాలేజీ విద్యార్థులకు పాత భావనాన్ని ఇచ్చి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూట్ కేసులను ఢిల్లీకి మోసుకెళ్తూ ఉంటే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తాండూరు ప్రజల పథకాలను కొడంగల్ కు మోసుకెళ్తున్నారన్నారు. రోహిత్ రెడ్డి పై ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఇక్కడ గాజులు ఎవరూ వేసుకుని కూర్చోలేదని వ్యక్తిగత విమర్శలు మానుకోని తాండూర్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. చర్చకు తాము ఎప్పుడైనా సిద్ధమని గణేష్ నిమజ్జనం తర్వాత పెట్టాలని కోరారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ అనిల్ కుమార్,నాయకులు రుద్రపటేల్, సంజీవ్, కరుణాకర్, అనంతరెడ్డి, ఇజాజ్, తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ స్థలాలు ఇందిరమ్మ ఇళ్లకు ఎలా ఇస్తారు?

**ప్రభుత్వానికి ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ లేఖ**

**ముషీరాబాద్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** ఆర్టీసీకి చెందిన స్థలాలను సంస్థ అవసరాలకు వినియోగించకుండా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎలా కేటాయిస్తారని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఎస్. బాబు, ప్రధాన కార్యదర్శి ఈదురు వెంకన్న లు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆర్టీసీ స్థలాల్లో పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామని రవాణా శాఖ మంత్రి చేసిన ప్రకటనపై వారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. అనేక ప్రభుత్వ భూములు ఖాళీగా ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆర్టీసీ స్థలాలపై దృష్టి సారించడం సరికాదని వారు విమర్శించారు. ఆర్టీసీ ప్రభుత్వంలో విలీనం కాలేదని, సంస్థకు చెందిన ఆస్తులు కార్పొరేషన్‌కే చెందుతాయని పేర్కొన్నారు. ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఆస్తులపై ఉన్న హక్కులను పరిగణనలోకి తీసుకోకుండా వాటిని ప్రజలకు కేటాయించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీలోనే సొంత ఇళ్లు లేని అనేక మంది పేద ఉద్యోగులు ఉన్నారని, వారంతా కూడా పేద ప్రజలేనని అన్నారు. ఇళ్లు లేని ఆర్టీసీ ఉద్యోగులకు సంస్థ స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, లేదంటే ఆర్టీసీ అభివృద్ధికి, ప్రయాణికుల సౌకర్యాల కల్పనకు ఆ స్థలాలను వినియోగించాలని ప్రభుత్వానికి సూచించారు. ఆర్టీసీ ఆస్తులను కబళించే ప్రయత్నం చేస్తే తమ యూనియన్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష పోరాటాలను ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గోడుగు యాదయ్య**



**మొయినాబాద్, సెప్టెంబర్ 05, జనంసాక్షి:** గురువు కేవలం పాఠాలు బోధించమే కాకుండా ఆలోచించడం నేర్పిస్తారని ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గోడుగు యాదయ్య అన్నారు. శనివారం సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్బంగా మండల పరిధిలోని ఆయా ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కేతిరెడ్డిపల్లి ప్రాధమిక, జిల్లా పరిషత్ పాఠశాలల్లో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధులుగా కేతిరెడ్డిపల్లి సర్పంచ్ గోడుగు యాదయ్య పాల్గొని రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులందరిని పూలు, శాలువాలతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అన్నారు. ఆ వృత్తికి వన్నెతెచ్చిన మహనీయుడు భారత తొలి ఉపరాష్ట్రపతి మాజీ రాష్ట్రపతి, భారత రత్న అవార్డు గ్రహీత సర్వేపల్లి రాధాకృష్ణన్ అని తెలిపారు. దేశవ్యాప్తంగా రాధాకృష్ణన్ జయంతి వేడుకలు ఉపాధ్యాయులు, విద్యార్థులు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రజల జీవితాలను వెలిగించే గురువులని తెలిపారు. బోధించే పాఠ్యాంశం మాత్రమే కాదు జీవితాన్ని నిలబెట్టే విలువలను కూడా నేర్పిస్తున్నారని పేర్కొన్నారు. గురువే దైవంగా భావిస్తారని అని అన్నారు. చిన్ననాటి తనంలో గురువులు నేర్పించిన జ్ఞాపకాలు విజ్ఞానం నేటి యువతరంలో మంచిగా ఉన్నత స్థాయికి ఎదగడం గురువుల జ్ఞాపకాలు పథిలంగా హృదయంలో నిలుపుకుంటారని అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోటూరి అనితరెడ్డి, పంచాయతీ కార్యదర్శి తారాబాయి, గ్రామ నాయకులు గోటూరి వంశీధర్రెడ్డి, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ దాతృత్వ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక అన్నదాన కార్యక్రమం





**హైదరాబాద్ (జనంసాక్షి) :** సెప్టెంబర్ 5న అంతర్జాతీయ దాతృత్వ దినోత్సవం సందర్భంగా స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులు, సంచార జాతుల వారికి ప్రత్యేక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాతృత్వం అంటే కేవలం ఆర్థిక సహాయం చేయడం మాత్రమే కాకుండా, ఆకలితో ఉన్నవారికి అన్నం అందించడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం, సమాజంలో మానవత్వాన్ని పెంపొందించడం కూడా దాతృత్వంలో భాగమే. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంతగా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని, అవసరంలో ఉన్నవారికి అండగా నిలవాలి. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ. పావని పాల్గొన్నారు.

# కార్పొరేట్ తరహాలో ఆస్పత్రి : ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

**నాడు శ్మశానవాటిను తలపించిన వైనం**

**వసతులు కరువై ప్రాణాలు కోల్పోయిన 8మంది తల్లులు**

**ఆస్పత్రి కూలగొట్టి పునఃనిర్మిస్తాననీ ఆరోజే మాటిచ్చా**

**కార్పొరేట్ తరహాలో సర్కార్ దవాఖానా**

**రూపాయి ఖర్చులేకుండా వైద్యపరీక్షలు, చికిత్స, మందుల పంపిణీ**



**రంగారెడ్డి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** గత పాలకుల నిర్లక్ష్యంతో శ్మశానవాటికను తలపించిన ఇబ్రహీంపట్నం ప్రభుత్వాస్పత్రిని అపోలో, యశోద హాస్పిటళ్లకు దీటుగా కార్పొరేట్ హంగులతో నిర్మిస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఇబ్రహీంపట్నం ఏరియా ఆస్పత్రి నిర్మాణ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిపై అధికారులు, వైద్యులతో సమీక్షించి తగు దిశానిర్దేశం చేశారు. గతంలో దరిద్రపు పాలన, వైద్య శాఖ వైఫల్యం కారణంగానే ఇబ్రహీంపట్నంలో ఎనిమిది మంది బాలింతలు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని ఎమ్మెల్యే మాయోగ ఉద్వేగంతో గుర్తు చేశారు. ఆనాడు ఆ ఘోరాన్ని నిరసిస్తూ తాను ఇబ్రహీంపట్నం నడిరోడ్డుపై కూర్చుని నిరసన తెలిపి, అప్పుడే ఆస్పత్రిని కూల్చివేసి పునఃనిర్మిస్తానని ప్రజలకు మాటిచ్చినట్లు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి శిథిలమైన పాత భవనాన్ని తొలగించి అత్యుత్తమ వసతులతో కొత్త భవన నిర్మాణాన్ని వేగవంతం చేసినట్లు చెప్పారు. ఆస్పత్రిని ఏరియా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడం, డిప్యూటేషన్‌పై వెళ్లిన వైద్యులంతా తిరిగి విధుల్లో చేరడంతో ఇక్కడ పరిస్థితులు పూర్తిగా మారాయని వైద్యులకు వివరించారు. గతంలో రోజుకు కేవలం 50 మంది వరకు మాత్రమే వచ్చేవారని, ప్రస్తుతం ఆ సంఖ్య రోజుకు 500 మందికి చేరిందని తెలిపారు. తాత్కాలిక భవనంలో అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీసిన ఎమ్మెల్యే... పనులు పూర్తయ్యే వరకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసేందుకు సచివాలయంలో ప్రత్యేక సమీక్ష జరిపి వైద్యుల కొరతను తీర్చినట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజలు నిత్యం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వైద్యం కోసం రోజుకు దాదాపు రూ.20 లక్షల వరకు ఖర్చు చేస్తున్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. పేద ప్రజల ఈ ఆర్థిక భారాన్ని తగ్గించడమే తన లక్ష్యమని, సర్కార్ దవాఖానాలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా రక్త పరీక్షల నుంచి అత్యవసర చికిత్స, మందుల పంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. నిర్మాణ పనుల్లో కాస్త ఆలస్యమైనా సరే, అపోలో, యశోద ఆస్పత్రులను తలదన్నేలా అద్భుతమైన సదుపాయాలు కల్పించడమే ధ్యేయమన్నారు. అవసరమైతే మరో 50 మంది వైద్యులను సైతం ఇబ్రహీంపట్నానికి రప్పించడానికి సిద్ధంగా ఉన్నామని, భవిష్యత్తులో ఏ చిన్న అనారోగ్య సమస్య వచ్చినా పేదలు నేరుగా సర్కార్ దవాఖానాకే వెళ్లేలా వైద్య వ్యవస్థను తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.



ఇబ్రహీంపట్నం చౌరస్తా నుంచి ఆక్టోపస్ వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులపై హెచ్ఆర్‌డీసీఎల్ అధికారులతో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ప్రత్యేకంగా మాట్లాడారు. పనుల్లో తలెత్తుతున్న జాప్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక ప్రజలకు ఎలాంటి రవాణా ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

# మోమిన్ పేట మండలంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**మోమిన్ పేట సెప్టెంబర్ 05 (జనం సాక్షి) :** మోమిన్ పేట మండలం లోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ప్రధానోపాధ్యాయులు. ఉపాధ్యాయులు. విద్యార్థులు.సిబ్బంది. తదితరులు సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులందరిదని అన్నారు. మేకవనం పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులకు పూలమాలలు, షాలువాళ్ళతో ఘనంగా సన్మానించారు. బూరుగుపల్లి లో సర్పంచ్ పట్ల వరప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మెమొల్టాను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి. పంచాయతీ కార్యదర్శి స్వప్న ప్రధానోపాధ్యాయుడు గౌరీ శంకర్. వీరేశం. మహేందర్. రమేష్. ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

# 22-ఏ భూ సమస్యను వెంటనే పరిష్కరించాలి

### బీజేపీ మహా దీక్షలో మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డిమాండ్




**హయత్ నగర్ సెప్టెంబర్ 5 (జనం సాక్షి) :** రైతులు, ప్లాట్ యజమానులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న 22-ఏ భూ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించి, అర్హత కలిగిన భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలని మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. భూములపై హక్కులు కలిగిన ప్రజలకు న్యాయం జరిగే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. రైతులు, ప్లాట్ యజమానులు, భూ యజమానుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ధర్నా చౌక్, ఇందిరా పార్క్ వేదికగా నిర్వహించిన మహా దీక్షలో కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 22-ఏ నిషేధిత జాబితా కారణంగా ఎదురవుతున్న సమస్యలపై పలువురు నాయకులు, బాధితులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. 22-ఏ నిషేధిత జాబితాలో భూములు ఉండటంతో అర్హత కలిగిన భూ యజమానులు తమ భూములను విక్రయించుకోలేక, రిజిస్ట్రేషన్ చేసుకోలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు. సంవత్సరాలుగా భూములను సాగు చేసుకుంటూ, చట్టబద్ధమైన హక్కులు కలిగి ఉన్న రైతులు సైతం ఈ సమస్యతో తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. అర్హత ఉన్న భూములను సమగ్రంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా 22-ఏ జాబితా నుంచి తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భూముల విషయంలో ప్రజలకు స్పష్టత కల్పించడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల భూములు, ఆస్తులు, హక్కుల పరిరక్షణకు బీజేపీ నిరంతరం ప్రజల తరఫున పోరాడుతుందని అన్నారు. 22-ఏ నిషేధిత జాబితా కారణంగా అన్యాయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. భూ సమస్యల పరిష్కారంలో జాప్యం కారణంగా రైతులు, మధ్యతరగతి కుటుంబాలు, ప్లాట్ యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సంబంధిత అధికారులు బాధితుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. "ప్రజల భూములు--ప్రజల హక్కులు పరిరక్షించడమే లక్ష్యంగా బీజేపీ చేస్తున్న పోరాటానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలి. 22-ఏ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించే వరకు పోరాటం కొనసాగుతుంది" అని కళ్లెం నవజీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మహా దీక్షలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్లాట్ యజమానులు, భూ బాధితులు పాల్గొన్నారు.

# కదం తొక్కిన జెన్ జీ.. స్తంభించిన తాండూరు ఇందిరా చౌక్!




**తాండూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి)** రాజకీయ వేదికగా యువత మరోసారి తన సత్తా చాటింది. కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనను ప్రశ్నిస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళనకు యువత భారీగా తరలిరావడంతో ఇందిరా చౌక్ జనసంద్రంగా మారింది. ప్రభుత్వ వైఫల్యాలు, హామీల అమలు, యువత సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తూ నాయకులు ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై పోరాటం ఆగదని, గత ఎన్నికలలో విద్యార్థులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని,యువతను అణచివేయాలని చూస్తే ఉద్యమం మరింత ఉధృతమవుతుందని హెచ్చరించారు. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ పీఠాన్ని కదిలించడం పెద్ద లెక్క కాదు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆందోళన కార్యక్రమంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం, పైలట్ రోహిత్ రెడ్డికి అనుకూలంగా నినాదాలు చేయడం, అభిమాన నాయకునితో సెల్ఫీలకు పోటీ పడడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# క్రీడలతో శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ పెంపొందుతుంది

### జాతీయ ఉపాధ్యాయ, క్రీడా దినోత్సవ వేడుకలలో
### అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు బిల్లా ఆనంద్ రవికుమార్




**హయత్‌నగర్, సెప్టెంబర్ 5 జనంసాక్షి :** విద్యార్థులు విద్యతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడల ద్వారా శారీరక దారుఢ్యంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, సమష్టి భావన, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు బిల్లా ఆనంద్ రవికుమార్ అన్నారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దానిని సాధించే వరకు నిరంతరం కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. రంగారెడ్డి జిల్లా, హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల శారీరక విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు క్రీడల ప్రాధాన్యత, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిల్లా ఆనంద్ రవికుమార్ తన క్రీడా ప్రస్థానాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. జూనియర్ ఆసియా, సీనియర్ ఆసియా క్రీడల్లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన మలేషియా, థాయ్‌లాండ్, ఈజిప్ట్ తదితర దేశాల్లో నిర్వహించిన పలు అంతర్జాతీయ టోర్నమెంట్లలో పాల్గొన్నారు. ఇండియన్ రైల్వేస్‌కు ప్రాతినిధ్యం వహించిన ఆయన ప్రస్తుతం సౌత్ సెంట్రల్ రైల్వేలో చీఫ్ టికెట్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

ఈ సందర్భంగా బిల్లా ఆనంద్ రవికుమార్ మాట్లాడుతూ క్రీడాకారుడిగా రాణించాలంటే శారీరక దారుఢ్యంతో పాటు మానసికంగా బలంగా ఉండాలని అన్నారు. ఎన్ని అవరోధాలు ఎదురైనా లక్ష్యం నుంచి వెనుకడుగు వేయకుండా ముందుకు సాగాలని సూచించారు. కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణతో వ్యవహరించడం, విధేయతను పాటించడం వంటి లక్షణాలు క్రీడల్లోనే కాకుండా జీవితంలోని ప్రతి రంగంలో విజయానికి పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, ప్రతిరోజూ కొంత సమయాన్ని వ్యాయామం, క్రీడలకు కేటాయించాలని సూచించారు. క్రీడల్లో ఓటమి ఎదురైనా నిరాశ చెందకుండా దానిని విజయానికి మెట్టుగా భావించి మరింత పట్టుదలతో సాధన చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ రెడ్డి, ఇందిర, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా. మధు, అకడమిక్ కోఆర్డినేటర్ డా. శేఖర్, కళాశాల లైబ్రేరియన్ డా. దుర్గాప్రసాద్ తదితరులతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. అవార్డు గ్రహీత డా. కె. అనితతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కళాశాల సిబ్బంది అభినందించారు. విద్యార్థుల్లో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, సమష్టి భావన, పట్టుదల, నాయకత్వ లక్షణాలు, అత్యుత్తమ ప్రతిభను పెంపొందించే దిశగా కళాశాల చేపడుతున్న కార్యక్రమాలకు ఈ వేడుకలు ప్రతీకగా నిలిచాయి.



# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అర్హులకే

### త్వరలోనే కేటాయించేలా చర్యలు.. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

**అమీర్‌పేట (జనంసాక్షి) :** అర్హులైన స్థానికులకే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయించేలా చర్యలు తీసుకుంటానని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హామీ ఇచ్చారు. శనివారం బన్సీలాల్‌పేటలోని బండ మైసమ్మనగర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కాలనీలో ఆయన పర్యటించి కాలనీవాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో విద్యుత్ మీటర్లు ఏర్పాటు చేయలేదని కొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వెంటనే సమస్యను పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. మరికొందరు తమకు ఇళ్లు కేటాయించలేదని విన్నవించారు. దీనిపై స్పందించిన తలసాని.. ఇంకా కొన్ని ఇళ్లు కేటాయించాల్సి ఉందని, వాటిని అర్హులకు కేటాయించాలని కోరుతూ కలెక్టర్‌కు ఇప్పటికే లేఖ రాసినట్లు తెలిపారు. అర్హులైన వారికి త్వరగా ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. గతంలో సరైన వసతులు, సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని గుర్తించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను నిర్మించి ఇచ్చారని తలసాని పేర్కొన్నారు. కాలనీలోని షాపులను తమకు తెలియకుండానే వేలం వేశారని కాలనీవాసులు ఫిర్యాదు చేయగా.. షాపుల ద్వారా వచ్చే అద్దెను కాలనీ నిర్వహణకు వినియోగించాలనే ఉద్దేశంతోనే వాటిని నిర్మించినట్లు వివరించారు. దీనిపై త్వరలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కవాడిగూడ డీసీ పుష్పలత, ఎలక్ట్రికల్ ఏఈ దుర్గాప్రసాద్, హార్టికల్చర్ అధికారి సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీపతి, ప్రేమ్, కుమార్‌యాదవ్, ఫహీం, రంజిత్, అబ్బాస్, వినయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వెయ్యి రోజుల అబద్ధపు పాలనను చూసి ప్రజలు విసిగు

### బీఆర్ఎస్ కౌన్సిలర్ పటేల్ సుప్రిత కరుణాకర్




**తాండూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి)** కాంగ్రెస్ వెయ్యి రోజుల అబద్ధపు పాలనను చూసి ప్రజలు విసిగిపోయారని బీఆర్ఎస్ 34వ వార్డు కౌన్సిలర్ పటేల్ సుప్రిత కరుణాకర్ అన్నారు. శుక్రవారం తాండూర్ పట్టణంలోని భద్రేశ్వర చౌక్ వద్ద నిర్వహించిన వెయ్యి రోజుల పాలనపై సదస్సులో బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను ఆరు గ్యారంటీల పేరుతో మోసం చేసి అధికారంలోకి వచ్చిన చరిత్ర మీది, తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చి ప్రజల సంక్షేమాన్ని కోరిన చరిత్ర మాది. అధికారం మీ వైపు ఉంది, ఎన్ని అబద్ధపు కేసులు అయినా పెడతారు. అయినా తాండూరులో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయ మన్నారు. బీఆర్ఎస్ 34వ వార్డు కౌన్సిలర్ పటేల్ సుప్రిత కరుణాకర్ మాట్లాడుతూ అధికారం మీ వైపు ఉంది, ఎన్ని అబద్ధపు కేసులు అయినా పెడతారు. తాండూరులో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అబద్ధపు పాలనను ఎండగడుతూ బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న సభలు చూసి భయపడి ఏదేదో పిచ్చి మాటలు కాంగ్రెస్ నాయకులు. మాట్లాడుతున్నారు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్ర ప్రజలు, తాండూరు ప్రజలు బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని,పైలెట్ రోహిత్ రెడ్డి ఎమ్మెల్యే గా గెలుపు ఖాయమని దీమవ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళలు, వృద్ధులు హాజరయ్యారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్‌పై సర్కార్ జాప్యం

## హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

## విద్యార్థులతో కలిసి చేవెళ్లలో బీఆర్ఎస్ ధర్నా, ర్యాలీ



**చేవెళ్ల, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)** ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపిస్తూ శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ధర్నా, ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి దేశమల్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ నాయకులు విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి, దాని ప్రకారం ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయడంతో పాటు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువతకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం వాటి అమలును విస్మరించడం సరికాదన్నారు. విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు శేఖర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రామాగౌడ్, ఆలూర్ ఉప సర్పంచ్ కసిరే వెంకటేష్, ముడిమ్యాల్ పీఏసీఎస్ డైరెక్టర్ కేసారం నరేందర్, సర్పంచులు మల్లారెడ్డి, లక్ష్మీప్రసన్న శేఖర్, నరహరి రెడ్డి, మాజీ సర్పంచులు శేరి శివా రెడ్డి, సులోచనా అంజన్‌గౌడ్, ఎన్ను జంగా రెడ్డి, మైనార్టీ నాయకుడు మహ్మద్ జాహెద్, ఆలూర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కారు ఢీకొని బైక్‌పై వెళ్తున్న మహిళ మృతి



**శంషాబాద్,సెప్టెంబర్5(జనంసాక్షి)** : నిర్లక్ష్యంగా, అతివేగంగా కారు నడిపి బైక్‌ను వెనుక నుంచి ఢీకొట్టడంతో ఓ మహిళ మృతిచెందిన సంఘటన శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. శనివారం ఉదయం 6:43 గంటలకు శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ అప్రోచ్ రోడ్డులోని ఆర్‌ఓబీ యూటర్న్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. టీఎస్07హెచ్‌ఎక్స్0918 నంబర్ గల బైక్‌పై పిలియన్ రైడర్‌గా వెళ్తున్న పుల్లమోని రాధిక (33)ను టీజీ07ఎక్స్8636 నంబర్ గల కారు వెనుక నుంచి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాధిక తల, ముఖానికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను ఆసుపత్రికి తరలించగా, వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. ప్రమాదంపై శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

## నేడు యాలాల్‌లో భారీ బహిరంగ సభ

## మండల పార్టీ అధ్యక్షుడు సి. రవీందర్ రెడ్డి



**యాలాల సెప్టెంబర్ 5 ( జనంసాక్షి ) :** వెయ్యి రోజుల కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ పార్టీ సమరభేరి మోగించింది. ఇందులో భాగంగా నేడు సెప్టెంబర్ 6వ తేదీన యాలాల్ మండలంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు సి. రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు అవుతున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని, ఈ దగా పాలనను ప్రజల్లో ఎండగట్టేందుకే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సమరభేరి కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా యాలాల్ మండలం లక్ష్మీనారాయణపూర్ చౌరస్తా వద్ద ఉదయం 9 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు తాండూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయుచున్నారని అన్నారు. కావున ఈ కార్యక్రమానికి యాలాల్ మండల ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు మరియు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, యువకులు, మహిళలు, రోహితన్న అభిమానులు, మండల గ్రామ ప్రజలు భారీ ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని మండల పార్టీ అధ్యక్షుడు సి రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

# లక్ష్యాన్ని ఎంచుకొని క్రమశిక్షణతో ఉన్నత స్థాయికి ఎదగాలి

## చేవెళ్ల ఎంఈఓ పురం దాస్




**చేవెళ్ల, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)** విద్యార్థులు నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకొని, క్రమశిక్షణతో చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని చేవెళ్ల మండల విద్యాధికారి (ఎంఈఓ) పురందాస్ సూచించారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కేజీఆర్ గార్డెన్‌లో శ్రీ చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీకి ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత మాజీ రాష్ట్రపతి, ఆదర్శ ఉపాధ్యాయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను స్మరించుకున్నారు. ఆయన జీవితం, విద్యార్థులకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. భారతదేశం ఆర్యభట్ట కాలంలోనే 'సున్నా'ను ప్రపంచానికి పరిచయం చేసి విజ్ఞాన రంగంలో తన ప్రతిభను చాటిందన్నారు. నేడు సైన్స్, టెక్నాలజీ, విద్య, ఆర్థిక, రక్షణ రంగాల్లో ప్రపంచ స్థాయిలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. మహాభారతంలో అర్జునుడికి పక్షి కన్ను మాత్రమే కనిపించిన విధంగా విద్యార్థులు కూడా తమ లక్ష్యంపైనే దృష్టి కేంద్రీకరించి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో ముందుకు సాగాలని ఎంఈఓ సూచించారు. మానవ మేధస్సును మరింత సృజనాత్మకంగా వినియోగించుకుని భవిష్యత్తులో వినూత్న ఆవిష్కరణలు చేయాలని ఆకాంక్షించారు. మనోధైర్యం ఎంతో ముఖ్యం విద్యార్థులు చిన్నచిన్న సమస్యలకు ఆవేశపడకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలని పురం దాస్ సూచించారు. భావోద్వేగాలకు లోనై ఆత్మహత్యలకు పాల్పడటం సరికాదన్నారు. ఫోన్లు, సోషల్ మీడియాను మంచి విషయాల కోసం మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా బాగా చదువుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జగన్, కళాశాల ప్రిన్సిపల్ శేఖర్, కరస్పాండెంట్ శ్రీకాంత్ ముదిరాజ్, డైరెక్టర్లు మనోహర్ రెడ్డి, మల్గారి రఘుపతి రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పది

## సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు



**యాలాల సెప్టెంబర్ 5 ( జనంసాక్షి ) :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దేవనూర్ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు మాట్లాడుతూ గురువు లేని విద్య గుడ్డి దీపం లాంటిది. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులే. సమాజంలో ఉపాధ్యాయ వృత్తికి ఎంతో గొప్ప స్థానం ఉందని అన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం మనందరికి గర్వకారణం. పిల్లలను సన్మార్గంలో నడిపిస్తూ, వారిని ఉన్నత శిఖరాలకు చేర్చడంలో ఉపాధ్యాయుల పాత్ర మరువలేనిది అని సర్పంచ్ రేణుకాదేవి కిషన్ రావు కొనియాడారు.అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయులను శాలువాలతో, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. అలాగే అంగన్వాడీ టీచర్స్, మరియు పాఠశాలను పరిశుభ్రంగా ఉంచే పారిశుద్ధ్య కార్మికులకు కూడా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మరియు మాజీ ఏఎంసీ డైరెక్టర్ మంత్రి వెంకటయ్య గారు, దీ=ా యువ నాయకులు మెట్లి కృష్ణ, కిరణ్ కుమార్, బోడ్కా మల్లేశం,ఎ. గోపాల్, సూర్య ప్రకాష్, మెట్లి నరేష్, సురేష్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యార్థులే రేపటి భవిష్యత్ భారత నిర్మాతలు

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు 5 లక్షల భారీ విరాళం

## ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 5(జనంసాక్షి)**



ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు ఐదు లక్షల భారీ విరాళం చెక్కు రూపంలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు ఆయన అందజేశారు, ఈ సంధర్బంగా బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులే భవిష్యత్ భారత నిర్మాతలని,సరస్వతీ విద్యా పీఠం,శిశు మందిర్ విద్యాలయాలు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, నైతిక నాణ్యమైన విద్యను అందిస్తున్నాయి




కావున విద్యార్థులను ఖచ్చితంగా సామాజిక స్పృహ, దేశ భక్తి కలిగి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతారు అనే నమ్మకంతో శిశు మందిర్ పాఠశాలకు సహకరించడం జరిగింది ,భవిష్యత్తులో కూడా సహకరిస్తానని అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సరస్వతీ విద్యాపీఠం జిల్లా అధ్యక్షులు డా. మల్లేశం, సరస్వతీ శిశుమందిర్ పాఠశాల అధ్యక్షులు కటకం వీరేందర్, యాజమాన్య కమిటీ సభ్యులు పెరుమాళ్లా రాం రెడ్డి, అనంత రెడ్డి, జి. నరేందర్, కౌన్సిలర్లు జుంటుపల్లి వెంకట్, ఎం. రామకృష్ణ,ఎన్, రాజు గౌడ్,విద్యావేత్త పర్యాద రామ కృష్ణ ,భీం శెట్టి మధుసూదన్,సుబ్బా రావు, ప్రభుశంకర్,మాజీ కౌన్సిలర్ జుబేర్ లాల,జోషి వికాస్,ప్రహ్లోద్, సమద్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తం

### బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి

### ఇబ్రహీంపట్నంలో విద్యార్థుల భారీ నిరసన ర్యాలీ

### ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి



**రంగారెడ్డి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి) :** తెలంగాణలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా మారిందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. సాగర్ హైవేపై సుమారు 3 వేల మంది విద్యార్థిని, విద్యార్థులతో ఈ ఆందోళన చేపట్టారు. బీఆర్ఎస్వీ నియోజకవర్గం అధ్యక్షులు నిట్టు జగదీశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. పదో తరగతి పాసైన విద్యార్థులకు రూ.10 వేల ఆర్థిక సాయం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు ఇస్తామని చెప్పి ఇప్పుడు వాటి ఊసే ఎత్తడం లేదని ప్రశ్నించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడకూడదన్నారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందకపోవడంతో వేలాది కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల హామీలో భాగంగా మహిళలకు తులం బంగారం ఇస్తామన్న మాటకు ఏమైందని నిలదీశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి బాధ్యతలు ఎవరు నిర్వహిస్తున్నారన్నారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకునే నాథుడే లేడా అంటూ నిలదీశారు. విద్యార్థుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, మాజీ జిల్లా చైర్మన్ సత్తు వెంకట్ రమణ రెడ్డి, యువజన నియోజకవర్గ అధ్యక్షులు జెర్కొని రాజు, బీఆర్ఎస్వీ నాయకులు రాజ్ కుమార్, మున్సిపాలిటీ అధ్యక్షులు మడుపు శివ సాయి, అబోతు ప్రవీణ్ నాయక్, బద్రీనాథ్, నూతన గంటి శేఖర్, గణేష్, వీరేష్, మున్సిపల్ చైర్మన్ సుదర్శన్ రెడ్డి, మండల అధ్యక్షులు రమేష్ గౌడ్, చీరాల రమేష్, పి. కృపేష్ భాస్కర్, శ్వేత బాలు, కొంద్రు ప్రవీణ్, సుల్తాన్, తిరుమల్ రెడ్డి, శివ పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమం కొరకు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం

### పూరిగుడిసెలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

### పార్టీలకతీతంగా పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

### అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు సరికాదు : కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**తలకొండపల్లిసెప్టెంబర్ 05 (జనంసాక్షి):** రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని లింగరావుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని రామకృష్ణాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ వేడుకలు,పలు అభివృద్ధి పనులను నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రారంభించారు.రామకృష్ణాపురం గ్రామంలో సొంత జాగా ఇచ్చి రాజీవ్ గాంధీ కాలనీగా రూపొందిస్తూ పేదల కోసం మంజూరు చేసి నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను,అలాగే హెచ్ఎండీఏ నిధులు రూ.40 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.అంతకుముందు గ్రామంలోని బురుజుగడ్డ ఆంజనేయ స్వామి దశాబ్ది ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై ఆలయంలో తలకొండపల్లి పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి సమక్షంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామంలోని పేద ప్రజలందరికీ నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలను పట్టించుకోలేదని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తోందని అన్నారు.గతంలో ఆగిపోయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేసి ఇస్తోందని,కల్వకుర్తి నియోజకవర్గంలో దాదాపు 5608 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పేదల కళ్లల్లో ఆనందం నింపుతున్నామని అన్నారు.తలకొండపల్లి మండలానికి 14,260 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు చేశామని,ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తూ దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ అందజేస్తున్న సన్నబియ్యాన్ని రోడ్లపై వండి,అదే బియ్యం తింటూ విమర్శలు చేయడం సరికాదని అన్నారు.పూరిగుడిసెలు లేని నియోజకవర్గంగా కల్వకుర్తిని తీర్చిదిద్దడమే లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రతి తండా,గిరిజన పల్లెల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల సొంతింటి కలను నెరవేరుస్తామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.

**అధికారులందరూ సమన్వయంతో పని చేయాలి**

ప్రజలకు కావలసిన అవసరాలు తీర్చడంలో అలసత్వం వహిస్తున్న ఎంపీడీవో,ఎమ్మార్వో,ల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలతో సమన్వయంతో పనిచేయాలని,పార్టీలకు అతీతంగా అందరికీ సంక్షేమం అందేలా చూడాలని ఆదేశించారు.పేదలకు సమన్యాయం అందేలా చూడాలని విమర్శలు చేయకూడదని అధికారులను ఆదేశించారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరువయేలా అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీతా నరసింహ,పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి,టీపీసీసీ జిల్లా కార్యదర్శి డీ.రఘురాములు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి,డిసిసి మాజీ ఉపాధ్యక్షులు భగవాన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు లట్టుపల్లి రమాదేవి జగ్గారెడ్డి,లింగరావుపల్లి ఉప సర్పంచ్ బూత్కూరు వెంకటరెడ్డి,ఏఎంసీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి,ఎంపీడీవో సీతారామమ్మ,తహసిల్దార్ కె.రమేష్ కుమార్, డీటీ రాజశేఖర్ రెడ్డి,ఆర్ఐ శ్రవణ్ కుమార్ నాయకులు రమేష్ యాదవ్, డేవిడ్, అవంచ నరసింహారెడ్డి, ఇంద్రకంటి రాఘవేందర్, రాజేందర్ నాయక్, జుట్టు తిరుపతి,ప్రదీప్ రెడ్డి, గోపాల్, పవన్ వాల్మీకి, తదితరులు పాల్గొన్నారు.



# వరల్డ్ తైక్వాండో దినోత్సవం సందర్భంగా క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో మెడల్స్ అందజేత

### తైక్వాండో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన నాగర్‌కర్నూల్ విద్యార్థులు

**నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో వరల్డ్ తైక్వాండో దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు డాక్టర్ రమేష్ చంద్ర చేతుల మీదుగా విద్యార్థులకు మెడల్స్ అందజేయడం జరిగింది. డాక్టర్ రమేష్ చంద్ర మాట్లాడుతూ, విద్యార్థులకు వరల్డ్ తైక్వాండో దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ విద్యార్థులు ప్రతి రోజు తైక్వాండో సాధన చేస్తూ జిల్లా స్థాయిలో రాష్ట్రస్థాయిలో జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి విజయాలు తీసుకురావాలి తైక్వాండో నేర్చుకుంటే విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది తనకు తాను రక్షించుకోవడానికి సెల్ఫ్ డిఫెన్స్ నేర్చుకోవచ్చు విద్యార్థులు శక్తివంతంగా, ఆరోగ్యంగా, చదువులో, ఏకాగ్రతలో, విద్యార్థులు మంచిగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో జర్నల్ సెక్రటరీ మాస్టర్ రవి కుమార్, క్లాస్ మెంట్ క్లబ్ వ్యవస్థాపకులు రాఘవేంద్ర, టీచర్ కురుమయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

